

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజేతలకు అభినందనలు. టీడీపీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు.వైసీపీ అక్రమాలకు ఎదురొడ్డి నిలిచిన టీడీపీ కార్యకర్తలు, నాయకులకు సెల్యూట్. ఈ ఫలితాలు ప్రజావిజయం, మార్పునకు సంకేతం.మంచికి మార్గం. రాష్ట్రానికి శుభసూచకం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# బాబు రావాలి... బాబే కావాలి



## ఇది 108 నియోజకవర్గాల మాట

### టీడీపీకి పెరిగిన అనుకూల ఓటు

### చంద్రబాబు తోనే భవిత అని నమ్ముతున్న యువత

### అరాచక పాలనకు అభివృద్ధి మంత్రంతో చెక్

### ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికపై పట్టభద్రుల తీర్పు ప్రభావం?

రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు ఘనవిజయం సాధించడం రాష్ట్ర భవితకు మరో మలుపుగా భావించవచ్చు. పట్టభద్రులు ఇచ్చిన తీర్పు కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు విస్తరించి ఉన్న మూడు ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి సంకేతంగా భావించవచ్చు. తొమ్మిది ఉమ్మడి జిల్లాల పరిధిలోనున్న 108 నియోజకవర్గాల ప్రజలు చంద్రబాబు పాలను ముక్తకంఠంతో కోరుకుంటున్న విషయం ప్రస్ఫుటం అయింది. అన్నిరంగాలలో అధోగతి పాలవడంతో పాటు, వ్యవస్థలన్నీ నిర్వీర్యమై, భావితరాల భవిష్యత్ అగమ్యగోచరంగా, రాష్ట్ర మనుగడ ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో విద్యావంతులు విజ్ఞతతో కూడిన తీర్పు ఇచ్చారు. ఎన్నికలలో డబ్బు, మద్యం, అక్రమాలు, దౌర్జన్యాలు కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో చంద్రబాబు చేసిన అభ్యర్థులు ఎంపిక ఒకరకంగా సాహసంతో కూడుకున్నదే. ఉన్నత విద్యావంతులు, సచ్ఛీలత, ప్రజలతో వున్న సంబంధాలు, సామాజిక దృక్పథం, వంటి అంశాల ప్రాతిపదిక గా టీడీపీ అభ్యర్థుల ఎంపిక జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన అరాచకాలను దృష్టిలో వుంచుకొని రాయలసీమ పశ్చిమ నియోజకవర్గంలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వంటి పోరాట యోధుడిని ఎంపిక చేయటం చంద్రబాబు చాణక్యానికి నిదర్శనం. సామాజిక మార్పు, ప్రజాసంక్షేమం దిశగానే చంద్రబాబు ఆలోచనలు సాగుతున్నాయని చెప్పటానికి ఈ అభ్యర్థుల ఎంపికే ప్రబల నిదర్శనం. ఉత్తరాంధ్ర లో 43.88 శాతం మంది, తూర్పు రాయలసీమ లో 45.30 శాతం మంది తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఓటు వేయటం రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజా తీర్పుకు సంకేతంగా భావించవచ్చు. సిఎం సొంత ప్రాంతం కావటంతో పాటు వైసీపీ కి కంచుకోటగా భావించే పశ్చిమ రాయలసీమ లోనూ టీడీపీ ఓటింగ్ శాతం భారీగా పెరిగింది. మూడు ప్రాంతాలలోనూ వైసీపీ ఓటింగ్ శాతం 2019 ఎన్నికలతో పోలిస్తే 18 నుంచి 22 శాతంకు

## వైసీపీకి పులివెందులలోనే పాతర

- భూమిరెడ్డికి టీడీపీ శ్రేణులు హ్యాట్సాఫ్



**అరాచకాలపై అలుపెరుగని పోరాటంతో విజయం**

**వైసీపీ అధినేతకు భయాన్ని పరిచయం చేసిన భూమి రెడ్డి**

**రాయలసీమ పశ్చిమ ఫలితంపై చివరి వరకూ ఉత్కంఠ**

వైఎస్ కుటుంబీకుల అరాచకాలకు అడ్డాగా వున్న పులివెందులలో అధికారపార్టీ కోటకు బీటలు వారాయి. అదే గడ్డపై పుట్టి ఆ అరాచకాలపై అలుపెరుగని పోరాటం జరుపుతున్న యోధుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వైఎస్ అడ్డా లో తెలుగుదేశం పార్టీ పతాకను సగర్వంగా ఎగురవేసి నాలుగు దశాబ్దాల చరిత్రను తిరగరాశారు. ఎమ్మెల్సీ రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేసిన భూమిరెడ్డి హెూరాహెూరీగా పోరాడి వైసీపీ అభ్యర్థి పై అప్రతిహత విజయాన్ని నమోదు

## బాబుతోనే భవిత.. ఇదే ప్రజల ఆకాంక్ష

**ఎన్నికల ఫలితాలపై కన్నా విశ్లేషణ**



ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఫలితాలు ప్రభుత్వ అరాచకాల అంతానికి నాంది అని టీడీపీ నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలపై కన్నా మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ చంద్రబాబుతోనే వుంటుందని ప్రజలంతా విశ్వసిస్తున్నారు అని చెప్పారు. టీడీపీ అధికారంలోకి రావాలన్న ప్రజల



మనం గెలవలేదు కదా, పోనీ పెద్దల సభ రద్దు చేయడానికి మళ్ళీ ట్రై చేద్దామా?

# కక్ష సాధింపు మా అజెండా కాదు

- నారా లోకేష్ వెల్లడి

- నిరుద్యోగంపై యుద్ధం ప్రకటిస్తాం
- ఉద్యోగకల్పనతో జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం
- గిరిజన ఆలయాలలో గౌరవవేతనంతో పూజారులను నియామకం
- గిరిజనులకు భూమిహక్కు పట్టాలు
- ఎస్టీ సామాజిక వర్గ ప్రతినిధులకు లోకేష్ హామీ

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగం పై యుద్ధం ప్రకటిస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా



కదిరి నియోజకవర్గం కొక్కింటి క్రాస్ వద్ద ఎస్టీ సామాజిక వర్గ ప్రతినిధులతో శనివారం లోకేష్ ముఖాముఖి

చైతన్యరథం

# కదిరి నియోజకవర్గంలో యువనేతకు బ్రహ్మరథం

## అడుగడుగునా మహిళల హారతులు, నీరాజనాలు



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 46వరోజు (శనివారం) శ్రీసత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలో కొనసాగింది. కదిరి నియోజకవర్గ ప్రజలు యువనేతకు బ్రహ్మరథం పట్టారు.



అడుగడుగడుగునా లోకేష్ కు రోడ్లవెంట బారులు తీరి సంఘీభావం తెలుపుతూ నీరాజనాలు పట్టారు. కదిరి నియోజకవర్గం, చీకటిమానిపల్లి విడిది కేంద్రం నుండి లోకేష్ పాదయాత్ర ప్రారంభించారు. అడుగడుగునా మహిళలు హారతులివ్వగా యువత, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముత్యాలపల్లి అనంతరం కొక్కంటి క్రాస్ వద్ద ఎస్టీలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్టీలు సమస్యలు లేవనెత్తగా అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



అనంతరం తనకల్లు చేరుకున్న యువనేతకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. రోడ్లపైకి భారీగా చేరుకుని తమ ఇబ్బందులు, బాధల్ని లోకేష్ తో విన్నంచుకున్నారు. అందరినీ ఆప్యాయతగా పలకరిస్తూ లోకేష్ ముందుకు సాగారు. యర్రగుంట్లపల్లికి చేరుకున్న లోకేష్ కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సమయంలో కొందరు వైసీపీ కార్యకర్తలు జై జగన్ అంటూ నినాదాలు చేయగా పార్టీ శ్రేణులు దేహశుద్ధి చేసి పంపారు. పోలీసులు సర్దిచెప్పండంతో కార్యకర్తలు వెనక్కితగ్గారు.

### జగన్ పాలనలో మహిళలకి రక్షణ లేదు
### - లోకేష్‌కి మొరపెట్టుకున్న శశికళ

జగన్ పాలనలో మహిళలకి రక్షణ కరవైందని తనకల్లు మండలం గందోడివారి పల్లికి చెందిన శశికళ నారా లోకేష్ ఎదుట ఆందోళన వ్యక్తం చేసింది. ఇంటి పక్కనే ఉండే వైసీపీ నేత తమపై దాడి చేశాడని, పోలీసులకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించింది. మహిళలపై వైసీపీ నేతలు దాడి చేయడం, కేసు పెట్టినా పోలీసులు స్పందించకపోవడంతో లోకేష్‌ని కలిసి తన గోడు వెళ్లబోసుకున్నానంది. స్థానిక టీడీపీ నేతలు అండగా ఉంటారని లోకేష్ శశికళకి భరోసా ఇచ్చారు.

### మెర్సీకిల్లింగ్‌కి అనుమతి కోరిన పాప జ్ఞానసాయిని బతికించిన బాబు
### పాప బతుకు ఆధారమైన పెన్షన్ తీసేసిన జగన్ రెడ్డి
### - నారా లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు



అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తెని చంపుకునేందుకు అనుమతి ఇవ్వాలని 2016లో తల్లిదండ్రులు పెట్టుకున్న మెర్సీ కిల్లింగ్ పిటిషన్ గుర్తుందా? చిత్తూరు జిల్లా మొలకలచెరువు మండలం ఆర్.ఎస్.కొత్తపల్లికి చెందిన జ్ఞానసాయి అనే బాలిక కాలేయ సమస్యతో బాధపడగా, చికిత్సకి 40 లక్షలకి పైగా ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. అంత స్థోమత లేని రమణప్ప డబ్బు కోసం అన్ని ప్రయత్నాలు చేశాడు. ఇక తన పాపని బతికించుకోలేనని మెర్సీ కిల్లింగ్‌కి అనుమతి కావాలంటూ మీడియా ద్వారా విన్నవించాడు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి సర్కారు





ఖర్చుతో వైద్యం చేయించాలని ఆదేశించారు. చంద్రబాబు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరు చేసిన 40 లక్షలతో లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించి జ్ఞానసాయిని కాపాడారు. 9 నెలల వయస్సు లో ఆపరేషన్ జరిగిన



తరువాత చిన్నారి జ్ఞానసాయి మందులకి, నెలనెలా పరీక్షలకి లక్షల్లో ఖర్చు కాగా టిడిపి ప్రభుత్వం సాయం అందించారు. పాప పెరిగి పెద్ద అయ్యింది. నాడు సీఎం చంద్రబాబు చేసిన సాయంతోనే తమ పాప జ్ఞానసాయి ప్రాణాలతో నిలిచిందని లోకేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసింది రమణప్ప కుటుంబం. చంద్రబాబు గారు సీఎంగా ఉన్నప్పుడు కాంట్రాక్టు జాబ్ కూడా ఇప్పించారని, వైసీపీ వచ్చాక అదే జాబ్ కారణంగా తన పాప జ్ఞానసాయి, తల్లికి వచ్చే పెన్షన్లు నిలిపేశారని



రమణప్ప లోకేష్ ఎదుట వాపోయాడు. ఇప్పటికీ పాప మందులకి నెలకి 20 వేలు అవుతోందని, ఇది తమకి చాలా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశాడు. పార్టీ తరపున వీలైన సాయం చేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు.







# చంద్రన్న బతుకునిచ్చారు... జగన్ ఉపాధి తీసేశాడు

## నారా లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తెని చంపుకునేందుకు అనుమతి ఇవ్వాలని 2016లో తల్లిదండ్రులు పెట్టుకున్న మెర్సీ కిల్లింగ్ పిటిషన్ గుర్తుందా? చిత్తూరు జిల్లా మొలకలచెరువు మండలం ఆర్.ఎస్.కొత్తపల్లికి చెందిన జ్ఞానసాయి అనే బాలిక కాలేయ సమస్యతో బాధపడగా, చికిత్సకి 40 లక్షలకి పైగా ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. అంత స్థోమత లేని రమణప్ప డబ్బు కోసం అన్ని ప్రయత్నాలు చేశాడు. ఇక తన పాపని బతికించుకోలేనని మెర్సీ కిల్లింగ్‌కి అనుమతి కావాలంటూ మీడియా ద్వారా విన్నవించాడు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి సర్కారు ఖర్చుతో వైద్యం చేయించాలని ఆదేశించారు. చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేసిన 40 లక్షలతో లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించి జ్ఞానసాయిని కాపాడారు.

9 నెలల వయస్సులో ఆపరేషన్ జరిగిన తరువాత చిన్నారి జ్ఞానసాయి మందులకి, నెలనెలా పరీక్షలకి లక్షల్లో ఖర్చు కాగా టిడిపి ప్రభుత్వం సాయం అందించారు. పాప పెరిగి పెద్ద అయ్యింది. నాడు సీఎం చంద్రబాబు చేసిన సాయంతోనే తమ పాప జ్ఞానసాయి ప్రాణాలతో నిలిచిందని లోకేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసింది రమణప్ప కుటుంబం. చంద్రబాబు గారు సీఎంగా ఉన్నప్పుడు కాంట్రాక్టు జాబ్ కూడా ఇప్పించారని, వైసీపీ వచ్చాక అదే జాబ్ కారణంగా తన పాప జ్ఞానసాయి, తల్లికి వచ్చే పెన్షన్లు నిలిపేశారని రమణప్ప లోకేష్ ఎదుట వాపోయాడు.



ఇప్పటికీ పాప మందులకి నెలకి 20 వేలు అవుతోందని, ఇది తమకి చాలా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశాడు. పార్టీ తరపున వీలైన సాయం చేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు.

# కాపులు, బలిజలకు న్యాయం చేస్తాం

**- నారా లోకేష్ హామీ**



టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాపులు, బలిజలకు అండగా నిలబడి న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. వైసీపీ హయాంలో కాపులపై వేధింపులు అధికమయ్యాయని ఆయన చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల చినరాజప్ప, బోండా ఉమామహేశ్వరరావు వంటి వారిపై తప్పుడు కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేశారని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం కదిరి నియోజకవర్గంలో బలిజ సామాజిక వర్గీయులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి హయాంలో కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి కాపుల సంక్షేమానికి 5 ఏళ్లలో రూ. 3,100 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక కాపు కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని చెప్పారు. సిఎం జగన్ కాపులు, బలిజలను అణచివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కాపుల న్యాయబద్ధమైన డిమాండ్ లు అన్నింటిని టిడిపి అధికారంలోకి రాగానే పరిష్కరించటం జరుగుతుందని హామీ ఇచ్చారు.









# రైతు రాయితీలు పునరుద్ధరిస్తాం

**- నారా లోకేష్ వెల్లడి**



టిడిపి అధికారంలోకి రాగానే టొమాటో రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. గతంలో రైతులకు అందించిన రాయితీలు అన్నింటిని టిడిపి అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తామని లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం కదిరి నియోజకవర్గం గంగసానిపల్లి లో టొమాటో రైతులు లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా టొమాటో రైతులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్ సిఎం అయ్యాక రైతుల వెన్నెముక విరిచేశాడని ఆరోపించారు. రూ. 3,500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానని హామీ ఇచ్చిన జగన్ వారిని నట్టేట ముంచేశారని విమర్శించారు. జగన్ చేతగానితనం కారణంగా టొమాటో రైతుకు కనీస ధరలేక రాయలసీమ రైతులు రోడ్లపై పారబోయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# భూమిరెడ్డికి డిక్లరేషన్ ఇవ్వకుండా వత్తిళ్లు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి డిక్లరేషన్ కాకుండా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వత్తిళ్లు వస్తున్నాయని తెలుగుదేశం పార్టీ ఆరోపించింది. వచ్చిన మెజార్టీ సహా గెలిచినట్టు ప్రకటించి కూడా అభ్యర్థికి డిక్లరేషన్ ఇవ్వలేదని పేర్కొన్నది. మిగతా రెండు చోట్ల గెలిచిన అభ్యర్థులకు కౌంటింగ్ ముగిసిన వెంటనే రిటర్నింగ్ అధికారులు డిక్లరేషన్ ఇచ్చారని పేర్కొన్నది. సీఎం సొంత జిల్లాలో ఉన్న సీటు పోయిందనే కారణంగా చివరి నిమిషంలో అక్రమాలకు తెర లేపారని ఆరోపించింది. ఈ విషయంపై స్థానిక నేతలతో మాట్లాడిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విషయం చేసే వరకు పోరాడాలని సూచించారు. ఈ విషయంపై తెలుగుదేశం నేతలు కాల్వ శ్రీనివాసులు, ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి, బిటెక్ రవి, కేఎస్ జవహర్, అయ్యనపాత్రుడు తదితర నేతలు తీవ్ర ఆందోళన వ్యక్త చేస్తూ డిక్లరేషన్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్ల రామయ్య శనివారం జూమ్ ద్వారా విలేకర్లతో మాట్లాడుతూ డిక్లరేషన్ తక్షణమే ఇవ్వాలంటూ కోరారు. ప్రజలు ఇచ్చిన తీర్పు జగన్‌కు అర్థంకావటం లేదా అని ప్రశ్నించారు.

చైతన్యరథం

# బాబు రావాలి... బాబే కావాలి

(మొదటిపేజి తరువాయి)

పైగా తగ్గింది. ఇంత భారీ మొత్తంలో ఓటింగ్ శాతం తగ్గటం ఆ పార్టీ నాయకులకు మింగుడు పడటం లేదు. అయితే ఇక్కడొక ప్రధాన విషయం గమనించాల్సిన అవసరముంది. టీడీపి కి భారీగా పెరిగిన ఓటింగ్ శాతం అంతా చంద్రబాబు కు అనుకూల ఓటు గానే పరిగణించాల్సి వుంది. ఎందుకంటే ఎన్నికలు జరిగిన మూడు స్థానాలలో పోటీ చేసిన పిడిఎఫ్ అభ్యర్థులకు 15 నుంచి 19 శాతం. బిజేపి అభ్యర్థులకు 3 నుంచి 6 శాతం ఓట్లు లభించాయి. దీన్నిబట్టి ప్రభుత్వ వ్యతిరేకత కంటే టీడిపి అనుకూల ఓటింగ్ పెరుగుదల అధికంగా వుందని అంచనా వేస్తున్నారు. సాధారణ ఎన్నికల నాటికి టీడిపి అనుకూల ఓటింగ్ గణనీయంగా పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. దానికి వ్యతిరేక ఓటు తోడైతే వచ్చే ఎన్నికల్లో టీడిపి ఒక ప్రభంజనం సృష్టించే అవకాశం వుంటుంది. ఈ సమయంలోనే టీడిపి శ్రేణులు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాల్సిన అవసరముంది. పట్టభద్రుల ఎన్నికలలో చూపిన తెగువ, పట్టుదల, నిబద్ధత, వచ్చే ఎన్నికల వరకు కొనసాగిస్తే సంపూర్ణ మెజారిటీ తో టీడిపి అధికారం చేపట్టడం తథ్యం.

**ఎమ్మెల్యే కోటా ఎన్నిక పై ప్రభావం**

ప్రస్తుతం జరిగిన పట్టభద్రుల ఎన్నికలలో టీడిపి అప్రతిహత విజయం వైసీపీలోనూ అంతర్మధనానికి దారితీసింది. ఈనెల 23 వ తేదీన జరుగనున్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు అంతరాత్మ ప్రబోధానుసారం వేసే ఓటుపై ఈ ప్రజా తీర్పు ప్రభావం పడగలదని అంచనా వేస్తున్నారు. ఆ ఎన్నికలలో అధికార పార్టీ 7స్థానాలకు అభ్యర్థులను పోటీకి నిలిపింది. టీడిపి ఒక స్థానానికి పోటీ పడుతుంది. వైసీపీకి చెందిన ఇరువురు సభ్యులు అంతరాత్మ ప్రబోధానుసారం ఓటు వేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇంకా ఎవరైనా సభ్యులు ఆ బాట పడతారా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి.

# వైసీపీకి పులివెందులలోనే పాతర

(మొదటిపేజి తరువాయి)

చేశారు. వైసీపీని పుట్టినిల్లు అయిన పులివెందుల లోనే పాతరేశారు. పట్టభద్రుల నియోజకవర్గాలలో విజయం ఒక ఎత్తు అయితే పులివెందుల అసెంబ్లీలో అధికార పార్టీకి ఘోర పరాభవం మరొక ఎత్తు. వివేకాహత్య గుట్టురట్టు అవటంతో వాస్తవాలను అక్కడి ప్రజలు గ్రహించి. సరైన సమయంలో సరైన తీర్పు చెప్పారు. వైసీపీ అధినేత కు సొంత ఇలాకాలోనే భూమిరెడ్డి ఓటమి భయాన్ని పరిచయం చేశారు. రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఫలితం కోసం గత రెండు రోజులుగా ఎడతెగని ఉత్కంఠ నెలకొని వుంది. ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగువారంతా ఆ ఫలితం గురించి ఆసక్తిగా వాకబు చేశారు.

చివరకు శనివారం రాత్రి భూమి రెడ్డి గెలిచినట్లు ప్రకటించారు. అయినప్పటికీ రిటర్నింగ్ అధికారి ధృవీకరణ పత్రం ఇవ్వకుండా జాప్యం చేయటంపై టీడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇదే విషయంపై ఎన్నికల కమిషన్ కు లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భూమిరెడ్డి కి హ్యాట్సాఫ్ చెబుతున్నాయి.

# బాబుతోనే భవిత.. ఇదే ప్రజల ఆకాంక్ష

(మొదటిపేజి తరువాయి)

ఆకాంక్షను ప్రస్ఫుటం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మూడు రాజధానుల కల్లబొల్లి కబుర్లకు స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు అవినీతిని కేంద్రీకృతం చేసి అంతులేని దోపిడీకి పాల్పడుతూ, ప్రజలపై మోయలేని పన్నుల భారం మోపారన్నారు. చాక్లెట్లు ఇచ్చి నక్లేస్ లు తీసుకెళ్లే విధంగా వారి వ్యవహార శైలి ఉన్నదన్నారు. వాలంటీర్లు ను ప్రజలకు కాపలాగా పెట్టి సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది దోచు కోవటానికే గాని. అభివృద్ధికి కాదన్నారు. ఈ విషయాన్ని విద్యావంతులు ముందుగా గ్రహించి ఈ ఎన్నికల ద్వారా మంచి తీర్పు చెప్పారని ఆయన వారిని అభినందించారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించటం తథ్యం అని చెప్పారు.

# కక్ష సాధింపు మా అజెండా కాదు

(మొదటిపేజి తరువాయి)

సమావేశమయ్యారు. అధికరంలోకి వస్తే జగన్ పై కక్ష తీర్చుకుంటారా అని కొంతమంది యువకులు నన్ను అడుగుతున్నారు. కక్ష సాధింపు మా ఏజండా కాదు. రాష్ట్రంలో వున్న యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించి జగన్ కి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం అని లోకేష్ స్పష్టం చేశారు. 500 కంటే ఎక్కువ జనాభా వున్న తాండాలు, గూడెం లను పంచాయతీలుగా గుర్తించింది టిడిపియేనని చెప్పారు. టిడిపి హయాంలోనే గిరిజనుల అభివృద్ధి కోసం ఐటిడిఏ లు ప్రారంభించామన్నారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు రూ.14.200 కోట్లు గిరిజనుల అభివృద్ధి కోసం ఖర్చు చేసినట్లు తెలిపారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ యాక్ట్ అమలుచేసిగ్ ఇరిజమలకు భూమి పట్టాలు, గ్రావిటీ ద్వారా 205 నీటి ప్రాజెక్టులు నిర్మించి గిరిజన తాండాలకు సురక్షిత త్రాగునీరు, గిరిజన ప్రాంతాలలో ఫీడర్ అంబులెన్స్ లు, గిరిజనులకు 100 యూనిట్ లు ఉచిత విద్యుత్, ప్రభుత్వ నిధులతో మొబైల్ టవర్స్, ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటర్నెట్ సేవలు, ఎస్టీలకు విదేశీ విద్యా గిరిజనులకు సబ్సిడీ రుణాలు, గిరిజన మహిళలకు పెళ్లికానుకగా 50వేలు అందచేయటం, భీమా, తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ , ఫుడ్ బాస్కెట్, గిరి గోరుముద్ద, వంటి ఎన్నో పథకాలను అమలుచేసినట్లు వివరించారు. ఎస్టీలను ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకుంది టిడిపియే నన్నారు. 45 ఏళ్లకే ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చి జగన్ మోసం చేశాడని ఆరోపించారు. జీవో 3 ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి గిరిజన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. విలువైన ఖనిజాలకోసమే ప్రాజెక్ట్ ల పెరుచెప్పి గిరిజనుల భూములు లాక్కుంటున్నారని చెప్పారు. గిరిజనులకు టిడిపి హయాంలో అమలుచేసిన అన్నీ సంక్షేమ కార్యక్రమాలను జగన్ ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్క తండా లోనూ రోడ్డు వేయలేదని చెప్పారు. భీమా పథకం, ఫుడ్ బాస్కెట్, గిరి గోరు ముద్ద లాంటి పథకాలు రద్దుచేశాడని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో గిరిజనులపై దాడులు పెరిగిపోయాయన్నారు. టిడిప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన భవనాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో గుడి నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. గిరిజన ఆలయాలలో పూజారులను నియమించి గౌరవవేతనం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు భూమి హక్కు పట్టాలు అందజేస్తామని చెప్పారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com





ఎమ్మెల్సీ విజేతలకు సింగపూర్ టీడీపీ నేతల శుభాకాంక్షలు





చైతన్యరథం

## గెలుపు సంబరాలు









టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉండవల్లిలోని ఆయన నివాసంలో టీడీఎల్పీ సమావేశం జరిగింది. పట్టభద్రుల ఎన్నికల్లో మూడు చోట్లా టీడీపీ గెలిచిన సందర్భంగా చంద్రబాబు నాయుడు కేక్ కట్ చేసి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు తినిపించారు. ఈ సందర్భంగా నేతలు పార్టీ అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు.

## వైనాట్ 175 అని ఇప్పుడు అనండి: బాలకృష్ణ

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీని యువత తొక్కిపట్టి నార తీశారు. ఈ ఫలితాలు ఏపీకి టీడీపీ పాలన ఎంత అవసరమో తెలియజేస్తున్నాయి. ఎమ్మెల్సీ స్థానాల ఫలితాలతో పులివెందుల కోటకు బీటలు. ఆ బీటలు త్వరలోనే తాడేపల్లి ప్యాలెస్ వరకు చేరుతాయి. జగన్ తాత దిగొచ్చినా దాన్ని కాపాడుకోవటం సాధ్యం కాదు. వైనాట్ 175 అని జగన్ ఇప్పుడంటే వినాలని ఉందని నందమూరి బాలకృష్ణ ఎద్దేవా చేశారు.

## విద్యార్థులను లాకప్‌లో పెట్టడం అమానుషం: చంద్రబాబు

జంగారెడ్డిగూడెంలో స్టూడెంట్స్ ను లాకప్ లో పెట్టడాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఖండించారు. ఫ్యాన్ రెక్కలు విరగొట్టారని జంగారెడ్డి గూడెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను లాకప్ లో పెట్టడం దారుణమన్నారు. చిన్న తప్పుకు విద్యార్థులను పోలీసులు కొట్టడమే కాకుండా ఏకంగా లాకప్ లో పెట్టడం నివ్వెరపరిచింది. ఫ్యాన్ రెక్కలు పాడు చేయడం ఏమన్నా హత్యానేరమా? పాఠశాల విద్యార్థులను పోలీస్ స్టేషన్ లో మరుగుదొడ్లు కడగాలి అని చెప్పడం, సంతకాలు పెట్టించుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఘటనకు బాధ్యులందరి పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. ఆ విద్యార్థులకు, వారి కుటుంబాలకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# వైవి సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవల్సిందే

## ఎన్నికల కమిషనర్‌కు చంద్రబాబు మరో లేఖ



అధికారులకు నోటీసులు ఇస్తే సరిపోదని ఎమ్మెల్సీ పోలింగ్ రోజున విశాఖలో ఎన్నికల బూత్ ల వద్ద పర్యటించిన స్థానికేతరు డైన వై వి సుబ్బారెడ్డి పై చర్యలు తీసుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. ఈ సంఘటనకు సంబంధించి చంద్రబాబు నాయుడు మూడు రోజుల క్రితం ఎలక్షన్ కమిషనర్‌కు లేఖ రాశారు అందుకు ఎలక్షన్ కమిషన్ సమాధానం ఇస్తూ ఫ్లైయింగ్ స్వాడ్, తహసిల్దార్ స్టేషన్ హౌస ఆఫీసర్లకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. పెళ్లి సుబ్బా రెడ్డి చర్యలు తీసుకో వాల్సిందేనని కోరుతూ చంద్రబాబు నాయుడు ఎలక్షన్ కమిషనర్ మరో లేఖ రాశారు.

లేఖలో అంశాలు:-

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ఉల్లంఘించిన వైసీపీ నేత వైవి సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందే. పోలింగ్ రోజు అక్కయ్యపాలెం ఎన్జీఓఎస్ కాలనీ, జీవీఎంసీ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ప్రభావితం చేసేలా సుబ్బారెడ్డి ప్రయత్నించారు. స్థానికేతరుడు అయిన సుబ్బారెడ్డి పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తూ పోలింగ్ బూత్ వద్ద నిబంధనలకు విరు ద్ధంగా తిరిగినా అధికారులు చర్యలు తీసుకోలేదు. ఘటనపై మేం ఫిర్యాదు చేసే వరకు అధికారులు దీనిపై స్పందించలేదు. ఎం.సి.సి అమలు చేయాల్సిన రిటర్నింగ్ అధికారి, సిటీ పోలీస్ కమిషనర్ తమ విధులను నిర్వర్తించకుండా అధికార వైఎస్సార్‌సీపీకి మొగ్గు చూపారు. వైవీ సుబ్బారెడ్డి పర్యటనను ఎన్నికల అధికారులు, పోలీసులు ధృవీకరించారు. ఈ కారణంగా వైవీ సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇటువంటి ఉల్లంఘనలపై చర్యలు తీసుకోకపోతే ఇవి నిబంధనలను అపహాస్యం చేస్తాయి.

ఈ ఘటనలో అలసత్వం వహించిన అధికారులతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన సుబ్బారెడ్డిపైనా చర్యలు తీసుకోవాలి. తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయని ప్రజల్లో నమ్మకం కలిగించాల్సి ఉంది.

## వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కల్ని ముక్కలు చేయడం ఖాయం : అచ్చెన్న



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించిన పట్టభద్రులకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు చెప్పారు. ఈ ఘన విజయం యువతకే అంకితం. విద్యార్థి, నిరుద్యోగ యువతను జగన్ నాలుగేళ్ల నుంచి మోసం చేస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో అవినీతి తప్ప అభివృద్ధి లేదు. యువతకు జగన్ పాలన పట్ల ఉన్న ఆగ్రహాన్ని ఓట్ల రూపంలో ప్రదర్శించారు. ఈ ఎన్నికల ఫలితాలు జగన్ రెడ్డి చేసిన మోసానికి యువత ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా ఏకమై ఫ్యాన్ పార్టీకి పవర్ కట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా కలసి ఫ్యాన్ రెక్కల్ని ముక్కలు చేయడం ఖాయం. దేశంలో అదాని సంస్థ దివాళా తీసినట్టు రాష్ట్రంలో వైసీపీ దివాళా తీసింది. అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని ఎన్నాళ్లు మాయ చేస్తారు ? జగన్ అరాచక పాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారు. అందుకే టీడీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్న దానికి స్పష్టమైన సంకేతం ఈ ఎన్నికల ఫలితాలు. సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఇవే ఫలితాలు పునరావృతమవుతాయి. లోకేశ్ పాదయాత్ర ప్రభంజనం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో మొదలయింది. ప్రజలు 2024 ఎన్నికల్లో వైసీపీ కి పాడే కట్టి పసుపు జెండాను ఎగురవేసేందుకు ఎదురు చూస్తున్నారని అన్నారు.





రిటర్నింగ్ అధికారుల నుంచి ధృవీకరణ పత్రాలు అందుకుంటున్న కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవిరావు

### వైసిపికి చెంపపెట్టు : నందమూరి రామకృష్ణ

పట్టభద్రుల ఎన్నికల ఫలితాలు వైసీపీ అప్రజాస్వామిక పాలనకు, జగన్ రెడ్డి అహంభావ విధానాలకు చెంపపెట్టు. విద్యావంతులు విజ్ఞతతో తీర్పు ఇచ్చారు. ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గాలలో తెలుగుదేశం అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించారు. పశ్చిమ రాయలసీమలో కూడా హెూరాహెూరీ పోరులో గెలుపు ఖాయం చేశారు. కుప్పం కోటను కొల్లగొడతామని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డికి, ఆయన వంధిమాగధులకు పట్టభద్రులు గుణపాఠం చెప్పారని నందమూరి రామకృష్ణ అన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం దగ్గర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో అఖండ విజయం సాధించిన సందర్భంగా బాణాసంచా కాలుస్తు విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ ఎన్నికల ప్రచార సమయంలో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ తెస్తామని ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక పూర్తిగా మర్చిపోయి వారికి ద్రోహం చేశారు.

- అయ్యన్నపాత్రుడు, మాజీ మంత్రి



# చిరంజీవిరావు విజయోత్సవ సంబరాలు



ఎచ్చెర్ల నియోజకవర్గం



గజపతినగరం నియోజకవర్గం



చీపురుపల్లి నియోజకవర్గం



నెల్లిమర్ల నియోజకవర్గం



రాజాం నియోజకవర్గం

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలులో టీడీపీ బల పరిచిన వేపాడ చిరంజీవిరావు గెలిపొందటంతో నెల్లిమర్ల హెడ్ క్వార్టర్స్ దగ్గర విజయోత్సవ సంబరాలు, మీడియా సమావేశం, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లిమర్ల నియోజక వర్గం ఇంచార్జి కర్రోతు బంగార్రాజు, డెంకాడ మండలం మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర రావు, డెంకాడ మండలం టీడీపీ అధ్యక్షలు పల్లె భాస్కర్ రావు,నెల్లిమర్ల మండలం టిడీపీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, భోగాపురం మండలం టీడీపీ అధ్యక్షలు కర్రోతు సత్యనారాయణ, విజయనగరం పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణోరాజు, విజయనగరం పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతి నిధి గేదల రాజారావు, విజయనగరం పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షలు ఆకిరి ప్రసాద్ రావు, రాష్ట ఎస్సీ సెల్ అధి కార ప్రతినిధి రాజప్పన్న, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశాఖలో చిరంజీవిరావు గెలుపు సంబరాలు



తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో వేపాడ చిరంజీవిరావు భారీ మెజార్టీతో విజయ ఢంకా మోగించిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు ఆదేశానుసారం 59 వ వార్డులో హనుమాన్ నగర్ గ్రామంలో వార్డు ప్రధాన కార్యదర్శి మిత్రిరెడ్డి శంకర్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ టిఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణరావు రాష్ట తెలుగు యువత ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్మోహన్ నాయుడు,విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పూడి భాస్కర్ విశాఖ పశ్చిమ జీసీ సెల్ నాయకులు దేవర ఈశ్వరరావు విశాఖ పశ్చిమ తెలుగు యువత అధ్యక్షులు తోనింగి రాజ్ కుమార్, విశాఖ పశ్చిమ తెలుగు మహిళ అధ్యక్షులు లాలం లావణ్యా, వార్డు ఉపాధ్య క్షులు రాంబాబు, వార్డు సీనియర్ నాయకులు కొత్తపల్లి సూరిప్పారావు, వెంకటేశ్వరరావు, సత్తిబాబు,మడక రమణ, పోలీస్ చిన్న , గణపతి, మారుతి లక్ష్మణరావు, పెద్దాడ పైడిరాజు, డోప్ప గోపి,మహిళా సోదరీమణులు సర్వశుద్ధి కుంచమ్మ, లాలం లక్ష్మీ,చెల్లారపు విజయ్, మంగ, పెద్ద ఎత్తున కార్యకర్తలు హనుమన్ నగర్ యువత, ప్రజలు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో విజయనగరం జిల్లా అధ్యక్షులు శ్రీ కిమిడి నాగార్జున పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయనగరం నియోజకవర్గం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## జగన్ అరాచక పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారు : ఎంపీ రామ్మోహన్‌నాయుడు



సీఎం జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ, అరాచక పాలన పాలనను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి ఘోర ఓటమే ఇందుకు నిదర్శనమని తెలుగుదేశం పార్లమెంట్ సభ్యుడు కింజారపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్రంలోని 108 అసెంబ్లీ స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నందున జగన్ నాలుగేళ్ల పాలనపై ఎన్నికల ఫలితాలను రెఫరండం గా భావించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలు తారుమారు చేయడం, బోగస్ ఓట్లను చేర్పించడం, హింసాత్మక చర్యలకు ప్రేరేపించినప్పటికీ ఉత్తరాంధ్రలోనే కాకుండా ఆయన జగన్ తన అడ్డాగా భావిస్తున్న రాయలసీమలో కూడా తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం విశేషంగా ఆయన అభివర్ణించారు.

తాము జగన్ పాలనతో విసిగిపోయామని ప్రజలు ఎన్నికల ద్వారా తెలియపరిచారని ఆయన అన్నారు. వైసిపి అధికారంలో వచ్చినప్పటి నుంచి తీసుకుంటున్న చర్యల వల్ల సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని గట్టేక్కించడానికి చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు.

సకాలంలో వేతనాలు, డి ఎ బకాయిలు చెల్లించమని, సిపిఎస్ ను పునరుద్ధరించాలని కోరిన టీచర్లను జగన్ వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం తెలుగుదేశం కార్యకర్తలను ఉత్సాహాన్ని నింపిందని, 20 24 ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుపొందడానికి కృషి చేయాలని, భవిష్యత్తు తరాల కోసం రాష్ట పునర్నిర్మాణం జరగాలని ఆయన అన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



టీడీపీఎమ్మెల్యేలు ప్రభుత్వవైఫల్యాలను ఎత్తిచూపుతుంటే, సమాధానం చెప్పుకోలేకనే జగన్, మమ్మల్ని సభనుంచి బయటకు పంపుతున్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సభనుంచి సస్పెండ్ చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలే సస్పెండ్ చేయడానికి సిద్ధమయ్యారు.

- కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి

# టిడిపికి ఓటు వేసిన పట్టభద్రులకు ధన్యవాదాలు

- జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడిపి విజయం సాధించినందున భీమవరం నియోజవర్గ టిడిపి అధ్వర్యంలో భీమవరంలోని టిడిపి కార్యాలయ ము నందు టీడిపి నాయకులు విజయోత్సవ వేడుక నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతా రామలక్ష్మి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ వైసిపి జగన్ అరాచక దౌర్జన్య రాక్షసపాలనకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో తెదేపా అభ్యర్థులు ఉత్తరాంధ్ర వేపాడ చిరంజీవి తూర్పు రాయల సీమ కంచర్ల శ్రీకాంత్ పశ్చిమ రాయలసీమ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిలకు విజ్ఞతతో ఓటు వేసిన విజ్ఞానవంతులైన పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా భీమవరం నియోజవర్గం నుండి పాల్గొన్న రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాసులను ప్రశంసించారు.

రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకునిగా డాక్టర్ వేపాడ చిరంజీవికి మద్దతుగా పట్టభద్రుల ఓటర్లను కలిసినప్పుడు వచ్చిన విశేష స్పందనకు టిడిపి విజయం ఖాయమని ముందుగానే ఊహించామని భారీ మెజార్టీ ఇచ్చిన పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ సర్కార్ వార్డు వాలంటరీలచే హై స్కూల్లో చదివిన వారిని పట్టబద్రులు ఓటర్లుగా నమోదు చేసి దొంగ ఓట్లు వేయించారని అయినా పట్టభద్రులు మేధావులు తెలుగుదేశంపార్టీకి అత్యధిక ఓట్లు వేయడం జగన్ పరిపాలనపై వ్యతిరేకమని విమర్శించారు.

# జగన్ ఢిల్లీ పర్యటనలపై ఎప్పుడు అబద్ధాలే!



జగన్ ఇప్పటివరకు 18 సార్లు ఢిల్లీ వెళ్లారని ఎప్పుడు చూసినా పర్యటన పై అబద్దాలు చెప్పుంటారని శాసనసభ్యులు కింజారపు అచ్చెన్నాయుడు, డోలా వీరాంజనేయ స్వామి ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో 85శాతంపూర్తైన టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి పేదలకు ఇవ్వలేని జగన్ 25లక్షల ఇళ్లు నిర్మిస్తాడా అని, సొంతిళ్లులేక పేదలు అవస్థలుపడుతుంటే, జగన్ వారిని కల్లబొల్లిమాటలతో వంచిస్తున్నాడని నిమ్మల రామానాయుడు విమర్శించారు.చంద్రబాబు ఇళ్ల నిర్మాణంపేరుతో పేదల్ని అప్పులపాలు చేస్తున్నాడని, దుష్ప్రచారంచేసిన జగన్ నాలుగేళ్లు అధికారంలోఉండి కేవలం 5ఇళ్లుమాత్రమే కట్టడం ముమ్మాటికీ దుర్మార్గ మే. టిడ్కో ఇళ్లకోసం జగన్ తనపాలనలో అరకట్టసిమెంట్ కూడా కేటాయించలేదు. జగన్ ఆఖరిఏడాదిలో అయినా చంద్రబాబుహయాంలో 85శాతం పూర్తయినఇళ్లను 15 శాతంపూర్తిచేసి అర్హులకు అందించాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన కోరారు.





డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యే లతో పిచ్చికూతలు కూయించకుండా, తన ఢిల్లీ పర్యటనపై జగనే నోరువిప్పాలని డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. "ఆదివారం కూడా అసెంబ్లీపెట్టి, ప్రతిపక్షసభ్యులు అందరూ హాజరు కావాలన్న ముఖ్యమంత్రి. ఎవరికీ చెప్పకుండా హుటాహుటిన ఢిల్లీవెళ్లి ఏంసాధించారో చెప్పాలన్నారు. మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు మమ్మల్ని తిట్టడానికి శ్రద్ధచూపుతున్నారుగానీ, ప్రజలకు ఏంచేస్తారో చెప్పడం లేదు. ముఖ్యమంత్రి ఢిల్లీవెళ్లి, రాష్ట్రానికి ప్రజలకు ఏంసాధించారో చెప్పాల్సిందే. జగన్ ఢిల్లీపర్య టనపై మంత్రులు, ఎమ్మెల్యేలు పిచ్చికూతలుకూస్తే సరిపోదు. తన ఢిల్లీపర్యటనపై జగనే నోరు విప్పాలని" ఆయన కోరారు.



దీపక్‌రెడ్డి మాట్లాడుతూ "ముఖ్యమంత్రి ఢిల్లీపర్యటనపై శాసనమండలిలో వాయిదాతీర్మానం ఇచ్చి, వాస్తవాలు చెప్పాలని తాముకోరుతున్నామని దీపక్‌రెడ్డి అన్నారు. బడ్జెట్ సమావేశాలు చాలాముఖ్యమైనవి. అందుకే ఆదివారం కూడా నిర్వహిస్తున్నామని చెబితే సంతోషించేవాళ్లం. సీఎం ముఖ్యమైన బడ్జెట్ సమావేశాల్ని కాదని, ప్రత్యేక విమానంలో ప్రజలసొమ్ముతో హుటాహుటిన ఢిల్లీవెళ్లి ఏంసాధించారో చెప్పాలని తాము డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. ద్రామాల రాంబాబు (మంత్రి అంబటి) పోలవరంపై చర్చించడానికే సీఎం ఢిల్లీవెళ్లారు అన్నారు. పోలవరంపై జగన్ ప్రధానమంత్రితో చర్చిస్తే, సంబంధిత శాఖమంత్రిని, అధికారుల్ని తీసుకెళ్లాలి. వారులేకుండా ఆయనొక్కడే ఏంచర్చించాడో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాజమండ్రిలో ఎమ్మెల్సీ ఎన్నికల విజయోత్సవాలు



ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో మెంబెర్ రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశాల మేరకు రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్ ఆధ్వర్యంలో నేడు బొమ్మూరు సెంటర్ నందు విజయోత్సవాలు జరిగాయి. బొమ్మూరు సెంటర్లో గల అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రూరల్ మండల టిడిపి అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్ మాట్లాడుతు ఈ పట్టభద్రుల ఎన్నికలు రాబోయే 2024 ఎన్నికలకు నాంది అని.జగన్ ప్రభుత్వానికి ప్రజలలో ఉన్న వ్యతిరేకత వీటి ద్వారా అర్థమైందని, రాష్టం అభివృద్ధి సాధించాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని, విద్యావంతులు, మేధావులు గుర్తించారు అని అన్నారు.

## ముమ్మిడివరంలో టిడిపి కార్యకర్తల సంబరాలు



ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ , తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి ఎన్నికలలో ఘన విజయం సాధించటం పట్ల టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడివరం నియోజవర్గం ఇంచార్జ్ దాట్ల బుచ్చిబాబు, అమలాపురం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి టిడిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో మూడు జిల్లాల పట్టబద్రుల ఎన్నికలలో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు అని, విశాఖ వాసులు జగన్మోహన్ రెడ్డి గో బ్యాక్ అని ఎన్నికల ఫలితాలు ఇచ్చారని అమరావతి రాజధాని అని మూడు రాజధానులు వద్దని ఈ సందర్భంగా ప్రజలు తీర్పు ఇచ్చారని తూర్పు రాయలసీమ కూడా అత్యధిక మెజారిటీతో గెలిచి . పశ్చిమ రాయలసీమ కూడా విజయం సాధించే దిశగా అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

రాబోయే రోజుల్లో వైసిపి పాలనకు అంతం పలికే రోజు దగ్గర పడిందని వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం రావడం ఖాయమని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఈ సందర్భంగా అన్నారు. మరో ముఖ్య అతిథి హరీష్ మాధుర్ మాట్లాడుతూ తూర్పు రాయలసీమ ఎన్నికల అబ్జర్వర్గా వెళ్లిన నాకు అక్కడ ప్రజలందరూ కూడా ఈ రాక్షస పాలన అంతం అవ్వాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని రాయలసీమ వాసులు అంద రూ కోరుకుంటున్నారని అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



సీఎం జగన్ ఢిల్లీ ఎందుకెళ్లారు..? ఏం తెచ్చారో చెప్పమంటే సభ నుంచి తమను సస్పెండ్ చేశారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అప్పుల అప్పారావులా మారారు.

\- అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

# పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వైసిపికి చెంపపెట్టు



పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికిన యువతకు, పట్టబద్రులకు, విద్యావంతులకు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనకు ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. ఈ ఎన్నికలలో జగన్ రెడ్డి ఎన్ని అరాచకాలు, దొంగ ఓట్లు సృష్టించిన విద్యావంతులు మంచి ఆలోచనతో తీసుకున్న నిర్ణయం ఆంధ్ర రాష్ట్రానికి మంచి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.జగన్ రెడ్డి మూడు రాజధానుల డ్రామాకు విద్యావంతులు, ఉత్తరాంధ్ర ప్రజలు తెరదించారు అన్నారు. రాయలసీమకు హైకోర్టు అని రాయలసీమ ప్రజలను మోసం చేయాలని అనుకున్న జగన్ రెడ్డికి రాయలసీమ ప్రజలు, విద్యావంతులు చీకొట్టారు అన్నారు.జగన్ రెడ్డి సొంత జిల్లా కడపలో కూడా జగన్ రెడ్డిని నమ్మటం లేదన్నారు. వై నాట్ 175 అన్న జగన్ రెడ్డికి ఈ తీర్పు వైసీపీకి రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో 17 సీట్లు అన్నట్టుగా ఉందన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి జగన్ రెడ్డి పాలన చూస్తున్న ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు విసుగెత్తింది అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశాడని, 73% పూర్తయిన పోలవరాన్ని ఆటకెక్కిం చాడని, విశాఖ స్టీల్ ప్లాంట్ చేజారిపోతున్న ముఖ్య మంత్రి జగన్ రెడ్డి నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ప్రవర్తిస్తున్నాడని, సొంత బాబాయి వివేకానంద రెడ్డి హత్య చేసిన వారిని కాపాడటం, ఇవన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు అన్నారు.

# ప్రత్తిపాడులో టిడిపి గెలుపు సంబరాలు



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ మాకినేని పెద్దరత్తయ్య సూచనలు మేరకు రాష్ట్ర తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధికార ప్రతినిధికల్లూరి శ్రీనివాస్, ప్రత్తిపాడు మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరాం ప్రసాద్ . ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు, కుర్రి సుబ్బారెడ్డి గారు,డక్కు మల్ల భాగ్య రావు, చెన్నుబోయిన శ్రీనివాసరావు, మల్లం రామకృష్ణ, వెలువెల్లి వెంకట సుబ్బారావు, పమ్మిడి శ్రీనివాసరావు, షేక్ మీరస, నాగరాజు, కాసు పెంటా రెడ్డి, సికా నవీన్, కోటపాటి సదాశివరావు, పాశం శ్రీనివాసరావు, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా సవాల్ స్వీకరించే దమ్ము ఉందా?: ప్రత్తిపాటి



మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తన నివాసంలో ఏర్పాటు చేసిబా మీడియా సమావేశంలో మాట్లాడాతు జగన్మోహన్ రెడ్డి, వారి మంత్రులు ఎమ్మెల్యేలు, స్థానిక మంత్రి విడుదల రజని అయినా సరే. నా సవాల్ స్వీకరించే దమ్ము ధైర్యం లేదని, ఉంటే నా సవాల్ స్వీకరించి చర్చలకు రమ్మని మీడియా సాక్షిగా ఛాలెంజ్ విసిరారు.ఆంధ్రప్రదేశ్ లో విచ్చేలా విడిగా అక్రమ మైనింగ్, నిర్వహిస్తూ దొంగ బిల్లులు పెట్టి ఆంధ్రప్రదేశ్ లో రోజుకు కొన్ని వందల లారీల్లో అక్రమంగా గ్రానెట్ తరలిస్తున్నారు.ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు ప్రకాశం జిల్లాల నుండి ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన మైనింగ్ ఆదాయాన్ని గండి కొడుతూ కొంతమంది అధికారులను అడ్డుపెట్టుకుని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఇంచార్జి లు, మంత్రులు ప్రేవేట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకొని ఒక్కొక లారీ కి 30,40 వేల రూపాయలు వసూలు చేసి రాష్ట్ర సరి హద్దులను దాటిస్తున్నారని, విచ్చల విడిగా అక్రమ మైనింగ్ చేస్తున్నారని. నేను నిరూపించటానికి సిద్ధంగా ఉన్నాను నా సవాల్ స్వీకరించి దానికి మీరు సిద్ధమా అని గతంలో నే. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి స్థానిక మంత్రి విడుదల రజనికి సవాల్ విసరటం జరిగిందని, నా సవాల్ కు సమాధానం చెప్పలేని చేతకాని దద్దమ్మలు, అసమర్థులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో మంత్రులు గా పనిచేస్తున్నారని, వారు మీడియా ప్రకటన ల్లో హడావిడి తప్ప వాస్తవంగా వారు చేసేది ఏమి లేదని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి వారి మంత్రులు ఎమ్మెల్యేలు పద్ధతి మార్చుకొని ఆంధ్రప్రదేశ్ లో విచ్చలవిడిగా జరుగుతున్న అక్రమ మైనింగ్ కి అడ్డుకట్టు వేయాలని. మైనింగ్ కార్య కలపాల పై అధికారులు స్పందించి తగున చర్యలు తీసుకోవాలని. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే అధికారులకు ఆ విధమైన ఆదేశాలు ఇవ్వాలని లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రకాశం జిల్లాలలో. తెలుగుదేశం పార్టీ. నాయకులందరూ ఏకమై ఉద్యమానికి తెరలేపుతామని అక్రమ మైనింగ్ కి అడ్డుకట్ట వేస్తాం అంటూ. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వన్ని హెచ్చరించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన నేపథ్యంలో నరసరావుపేట లో టీడీపీ కార్యాలయం నుంచి పల్నాడు బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు, చదలవాడ అరవింద్ బాబు,టీడీపీ శ్రేణులు.



పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సత్తెనపల్లి నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు. క్లస్టర్ సభ్యులతో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జివి ఆంజనేయులు సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాల గురుంచి అడిగి తెలుసుకున్నారు.



మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇందార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయాన్ని పురస్కరించుకుని మాచర్ల మండలం సాగర్‌లో మండల టిడిపి అధ్యక్షులు నేరిటి వీరాస్వామి ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ సంబరాలు.



జగ్గయ్యపేట పట్టణంలో చెరువు బజారు నందు సీతారామ మందిరము (చిన్న రామాలయం) నందు హనుమాత్ సీతారామచంద్ర లక్ష్మణ స్వామి వార్ల ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

దక్షిణ కోస్తా
చైతన్యరథం
https://www.telugudesam.org/

తూర్పు పశ్చిమ ఉత్తరాంధ్ర రాయలసీమ పట్టభద్రులు ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు. మంచి తీర్పునిచ్చి వైసీపీకి బుద్ధి వచ్చేలా చేసినందుకు పట్టభద్రులకు కృతజ్ఞతలు.

- మాలేపాటి సుబ్బనాయుడు, కావలి నియోజకవర్గ ఇంచార్జి



# కావలిలో అంబరాన్నంటిన తెలుగు తమ్ముళ్ల సంబరాలు





కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తెలుగు తమ్ముళ్ల హర్షద్వానాల మధ్య సంబరాలు అంబరాన్నంటాయి. రాష్ట్రంలో జరిగిన తూర్పు పశ్చిమ ఉత్తరాంధ్ర రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అత్యధిక మెజారిటీ సాధించడంతో కావలి నియోజకవర్గ టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చి, భారీ కేకును కత్తిరించి వచ్చిన వారందరికీ పంచిపెట్టారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసారు. జై తెలుగుదేశం.. జై జై తెలుగుదేశం అనే నినాదాలతో ట్రంకు రోడ్డులోని ఏఎం బేకరీ సెంటర్ మారు మ్రోగింది.

ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇంచార్జ్ మాలేపాటి మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. 105 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగితే ఎలాంటి ఫలితాలు వచ్చాయో అందరూ చూశారని, జగన్ ప్రభుత్వంపై విద్యావంతులకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమైంది అన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు 105 నియోజకవర్గాల్లో సెమీఫైనల్ లాంటి ఎన్నికలు జరిగాయని, అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తే ఏమవుతుందన్నదానికి ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. రాబోవు 2024 ఎన్నికల్లో కూడా ఇదే పునరావృత్తమవుతుందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలవబోతున్నారని స్పష్టం చేశారు.

## శ్రీకాంత్ విజయంపై టిడిపి సంబరాలు









యర్రగొండపాలెంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గెలిచిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ముందుగా యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పటాసులు కాల్చి, టిడిపి ఇంచార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు కేక్ కటింగ్ చేశారు. అనంతరం టిడిపి కార్యాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉద్దేశించి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ గెలుపు మార్పునకు నాంది



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ అత్యధిక మెజార్టీతో గెలవడం జరిగింది. 29 వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మేకల నరసింహారావు, ఎండ్లూరి నాగేశ్వ రరావు ,కోటా రాంబాబు, చింతలపల్లి నారాయణ, కత్తుల శివశంకర్, వెంకటేశ్వర్ రెడ్డి, ఆటో మస్తాన్ డీలక్స్ మస్తాన్, సుభాని, రబ్బాని, గుంజ విజయలక్ష్మి, సోమా నాయక్, అయినా బత్తిన వెంకటేష్, చెన్ను శివ బాబు ,కండ్లగుంట మస్తాన్ బాబు, ధీరజ్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో టీడీపీ పార్టీ అభ్యర్థి గా కంచర్ల శ్రీకాంత్ విజయ కేతనం జెండా ఎగరావేసిన సందర్భంగా విజయోస్తవ సంబరాలు.



రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులైనా దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కంచర్ల శ్రీకాంత్ గెలుపు కోసం పనిచేసిన 49వ డివిజన్ నాయకులకు, కార్యకర్తలకు ఇవే మా ధన్యవాదాలు.

## విజయోత్సవాలలో టిడిపి కార్యకర్తలు



ప్యాపిలి మండలం,పోతుదొడ్డి గ్రామంలో పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి గెలు పొంద డంతో విజయో త్సాహంతో కేక్ కట్టింగ్ చేసిన నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ ఎంపీపీ ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ నియోజకవర్గ సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, పోతుదొడ్డి గ్రామ నాయకులు కదిరప్ప, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

మా అభ్యర్థి ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు.. 175 కు 175 స్థానాల్లో గెలుస్తామని చెప్పిన సీఎం జగన్‌కు పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పారు.

- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి



# మంత్రుల నోళ్లు మూతపడ్డాయ్: సోమిరెడ్డి



ఎందరో నియంతలు మట్టిలో కలిసిపోయారని.. ఇక జగన్ రెడ్డి ని కూడా జనం మట్టిలో కలుపుతారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో 108 నియోజక వర్గాలల్లో అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేశారని, రెండు పట్టభద్రుల స్థానాల్లో టీడీపీ గెలిచిందన్నారు. ఇక పశ్చిమ రాయలసీమ స్థానంలో రాంగోపాల్ రెడ్డి గెలిచేందుకు సిద్ధంగా ఉన్నారని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. "మా అభ్యర్థి ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు.. 175 కు 175 స్థానాల్లో గెలుస్తామని చెప్పిన సీఎం జగన్‌కు పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పారు.. ప్రతిపక్షం ఉండకూడదని చెప్పారు.. ప్రతిపక్షం ఉండాలని మేము కోరుకుంటున్నాము.. మేము 155 అంటున్నాము.. మీలా నియంతలా 175 అని టీడీపీ మాట్లాడటం లేదు.. అడవుల్లో జంతువులుగా ఒంటరిగా వస్తామనే మంత్రుల నోర్లు ఇప్పుడు మూసుకున్నాయి.. ఇకనైనా క్రూయల్ రాజకీయాలు మానుకుని, నిజమైన ప్రజాసేవ చేయండి.. విశాఖ రాజధాని వద్దంటూ చదువుకున్న పట్టభద్రులు మంచి తీర్పు ఇచ్చారు.. మీ పిచ్చి రాజకీయాలకు, చర్యలకు ఇది చెంప పెట్టు.." అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలో యువగళం పాదయాత్రలో పాల్గొని పాదయాత్ర చేస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గుండుమల స్వామి గారు మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ మూర్తి గారు మరియు మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం తమ్ముళ్లు .



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల కౌంటింగ్ అనంతపురం జేఎన్.టి.యు కళాశాల నందు పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జి బికె.పార్థసారథి, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు నరసానాయుడు .



పోలీసుల ఆంక్షలనుంచి బయటపడి అనంతపురం జే.ఎన్.టి.యు లో జరుగుచున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం సమీపానికి చేరుకున్న పరిటాల సునీతమ్మ.



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల కౌంటింగ్ సెంటర్ దగ్గరకు వెళ్లని వ్వకుండా అనంతపురం అర్బన్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో ఇంటి ముందే బైఠాయించడం జరిగింది.



పశ్చిమ రాయలసీమ శాసనమండలి ఎన్నికల్లో భాగంగా గత రెండు రోజుల నుండి కౌంటింగ్ ప్రక్రియ అనంతపురం జేఎన్టీయూ కళాశాల నందు కొనసాగుతోంది. ఈ ప్రక్రియను సజావుగా జరిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గం కౌంటింగ్ ఏజెంట్స్, ధర్మవరం క్యాడర్ .



సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలో చీకటిమానిపల్లి గ్రామం నుండి నారా లోకేశ్‌తో కలసి యువగళం పాదయాత్రలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ.



ఈ నెల 21,25,26 న పుట్టపర్తి నియోజకవర్గంలో జరగనున్న నారా లోకేష్ యువగళం సభాస్థలం పరిశీలన.



హిందూపురం లో తెదేపా శ్రేణులు సంబరాలు.



సోమందేపల్లి లో సంబరాలు జరుపుకున్న టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు.



నంద్యాల పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ మోహన్ రెడ్డి, ఓర్వకల్లు మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



అది సైకో పాలనపై ప్రజావిజయం. ప్రజలకు నమస్సులు. విజేతలకు అభినందనలు. - నారా లోకేష్, టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# టిడిపి విజయోత్సవ సంబరాలు







రాష్ట్రవ్యాప్తంగా టీడీపి విజయోత్సవ సంబరాలు ఆకాశాన్నంటాయి. టీడీపి బలపర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా చిరంజీవి రావు, తూర్పురాయలసీమ ఎమ్మెల్సీగా కంచర్ల శ్రీకాంత్ గెలుపొందటం ప్రజల మార్పును కోరుకుంటున్నారని స్పష్టమైన సంకేతాలు వచ్చాయని టీడీపి పార్టీ భావిస్తుంది.

### చంద్రగిరిలో టీడీపీ సంబరాలు

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి మండలంలోని రంగంపేట ప్రధాన కూడలి వద్ద పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి విజయం సాధించిన సందర్భంగా టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రమేష రాయల్ చంద్రగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు, టీడిపి సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, సిద్ధప్ప, పచ్చిపాల కిషోర్, మబ్బు జ్ఞానశేఖర్, నడిపి అన్న, పలని, గుణశేఖర్, రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చీరాలలో విజయోత్సవ సంబరాలు

తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించడంతో చీరాలలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. కొత్తపేటలోని టీడిపి కార్యాలయం నుండి గడియార స్తంభం కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు, లావేటి శ్రీనివాస తేజ, కౌతరపు జనార్ధన్ రావు, గంజి పురుషోత్తం, కొమ్మనబోయిన రజని, సుబ్బలక్ష్మి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎర్రగొండపాలెంలో ర్యాలీ సంబరాలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పు రాయలసీమ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ భారీ మెజార్టీతో గెలిచిన నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు ఆధ్వర్యంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఎర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో టపాసులు కాల్చి జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ పట్టబద్రులు తమ అమూల్యమైన ఇటు టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్‌కు వేసి గెలుపునకు కారకులైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మండల పార్టీ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబుకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అఖండ విజయం సాధించడం పై బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన సహ శాసనసభ్యులతో పాటు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని శుక్రవారం రాత్రి ఆయన నివాసం లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలతో జగన్ ప్రభుత్వం పతనం మొదలైందని, ఈ సమయంలోనే పార్టీ శ్రేణులు కష్టించి పనిచేస్తే రేపటి ఎన్నికల్లో అధికారం మనదేనని చంద్రబాబు వారికి ఉద్బోధించారు. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి కృషిచేసిన పార్టీ ఎమ్మెల్యేలు, నేతలను ఆయన అభినందించారు

### అనపర్తిలో విజయోత్సవ ర్యాలీ

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర తూర్పు రాయలసీమలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగరవేసిన సందర్భంగా అనపర్తిలో టిడిపి శ్రేణులు శనివారం ఉదయం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని అనపర్తి దేవి చౌక్ కూడాలి నుంచి మెయిన్ రోడ్డు మీదగా గాంధీ విగ్రహం వరకు బై బై జగన్ అనే నినాదంతో ప్లకార్డులు పట్టుకొని విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద టిడిపి నాయకుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కేకును కోసి టిడిపి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకుడుగా పనిచేసిన అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేసిన సందర్భంగా అనపర్తి టిడిపి నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ఫలితాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నాడి ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. మూడు ప్రాంతాలకు సంబంధించి ఎన్నికల జరిగితే ఏకపక్షంగా ఫలితాలు వచ్చాయన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల ప్రజానీకం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం పై ఉన్న అసంతృప్తిని ప్రజలు బ్యాలెట్ ద్వారా తీర్పునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

### కాకినాడ టిడిపి కార్యాలయంలో...

రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధిచండంతో శనివారం కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అంగ బలం, అర్థబలాలతో గెలుపొందాలని చూసిన అధికార వైసీపీకి శృంగ భంగం తప్పలేదని విమర్శించారు

### గరుగుబిల్లిలో విజయోత్సవ ర్యాలీ

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడిపి బలపరిచిన వేపాడ చిరంజీవి సమీప ప్రత్యర్థి అయిన వైసీపీ అభ్యర్థి పై అత్యధిక మెజార్టీతో ముందుకి కొనసాగుతున్న సందర్భంగా గరుగుబిల్లి మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అక్కేన మధుసూదనరావు ఆధ్వర్యంలో శుక్రవారం విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరి కోసం మిఠాయిలు తినిపించుకొని ఆనంద ఉత్సాహంతో ర్యాలీని నిర్వహించారు..

## పశ్చిమ రాయలసీమ కౌంటింగ్ ప్రక్రియలో తక్షణ జోక్యం చేసుకోవాలి

కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు నాయుడు లేఖ

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల కౌంటింగ్ ప్రక్రియలో తాజా పరిణామాలపై అత్యవసరంగా కలుగజేసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లేఖ రాసారు.

**లేఖలోని అంశాలు..**

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఫలితాల విషయంలో అధికారపార్టీ అనుచిత చర్యలకు దిగింది. టీడీపీ అభ్యర్థి గెలిచినప్పటికీ డిక్లరేషన్ సర్టిఫికేట్ ఇవ్వకుండా నిలిపివేశారు. టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి ఎన్నికల్లో గెలుపొందినట్లు సంబంధిత రిటర్నింగ్ అధికారి రెండు గంటల క్రితమే ప్రకటించారు. సిఎం నుంచి, ఆయన కార్యాలయం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా ఇప్పుడు డిక్లరేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు.ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థికి నిబంధనల ప్రకారం వెంటనే డిక్లరేషన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంది. ఈ విషయంలో వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని కోరుతున్నా అని చంద్రబాబు పేర్కొన్నారు.





## మూడు రాజధానుల ఆటకు ఇక చెక్

రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి అధికార వికేంద్రీకరణ, మూడు రాజధానులంటూ ఇన్నాళ్ల నెట్టుకొచ్చిన సీఎం జగన్ కు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టుగా చెప్పాలి. ముఖ్యంగా రాష్ట్ర కార్యనిర్వాహక రాజధాని విశాఖ అని, అక్కడి నుంచి పరిపాలన సాగిస్తామని తరచూ చెప్పే సీఎం జగన్, వైసీపీ నేతలకు ఉత్తరాంధ్ర పట్టభద్రులు గట్టి ఝలక్ ఇచ్చారన్నది నూటికి నూరు శాతం నిజం. ఇక్కడ టీడీపీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు అనూహ్య విజయంతో అధికార పార్టీ మూడు ముక్కలాటకు బ్రేక్ పడిందని భావించాలి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ప్రజలందరి ఆమోదం పొందిన అమరావతి ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేసి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కల ముచ్చట ప్రారంభించిన వైసీపీకి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో గర్వభంగమైంది. ప్రజాభిప్రాయాన్ని ధిక్కరించి నిర్లక్ష్య వైఖరి, నిరంకుశ ధోరణిని ఈ ఫలితాలను నిలదీసేలా ఉన్నాయి. ఉత్తరాంధ్రలో టీడీపీ విజయభేరి మోగించడంతో వైసిపి గొంతులో వెలక్కాయ పడ్డ చందంగా తయారైంది. వైసిపి ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న విషయాన్ని పట్టభద్రులు ముఖ్యంగా యువత తమ ఓటు ద్వారా తెలియజేసినందున వారిని మనసారా అభినందించక తప్పదు. అదే మాదిరిగా విశాఖని అలాగే ఉండనివ్వండి, అమరావతి సంగతి చూడమంటూ యువత తమ అభిప్రాయంగా ఈ ఫలితం ద్వారా చెప్పినట్ట యింది. ప్రజల్లో ఇంత వ్యతిరేకత ఉండగా విశాఖ నుంచి పాలన ఎలా ప్రారంభించాలా అని సీఎం జగన్, ఇతర వైసిపి నేతలు తలలు పట్టుకున్నారు. మూడు రాజధానుల అంశాన్ని ప్రజలు స్వాగతిస్తారని పదే పదే ప్రగల్భాలు పలికిన అధికార పార్టీ నేతలకు ఈ ఎన్నికల ద్వారా ఉత్తరాంధ్ర పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పారన్నది స్పష్టం. తొలిసారి సాధారణ ఎన్నికల తరహాలో జరిగిన ఉత్తరాంధ్ర పట్ట భద్రుల ఎన్నికల్లో విజయం కోసం వైసీపీ తన ప్రతిష్టను ఫణంగా పెట్టిందని చెప్పాలి. ఉత్తరాంధ్ర జిల్లాల మంత్రులు, ఇన్చార్జి మంత్రి, మరి 30 మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు, 8 మంది ఎమ్మెల్సీలు ఇతర మంది మార్బలంతో 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గడపగడపకు తిరిగి యువత కాళ్లు, గడ్డాలు పట్టుకుని బతిమలాడారు. అయిన వారు నమ్మలేదని, చీత్కరించుకున్నారని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదిగో పులి...అదిగో మేక అంటూ విశాఖ కేంద్రంగా పాలన ప్రారంభిస్తామని తేదీల పై తేదీలు ప్రకటిస్తూ చివరకు జులై నుంచి పాలన ప్రారంభిస్తామని సీఎం జగన్ చెప్పిన మాటలను ఓటర్లు నమ్మలేదు సరికదా అస్సలు విశ్వసించలేదు కూడా. విశాఖ రాజధాని కావడం తమకు ముఖ్యం కాదన్న విషయాన్ని నిరూపించారు. అన్ని చోట్ల మాదిరిగానే ఇక్కడ కూడా గెలుపు కోసం ఓటర్లను ప్రలోభ పెట్టడానికి వైసిపి చేయని ప్రయత్నం అంటూ లేదు డబ్బులు, వస్తువులు పంపిణీ చేసినప్పటికీ అరాచక వైసీపీని ఓడించి పట్టుభద్రుల విజ్ఞత ప్రదర్శించారని చెప్పాలి. వైసీపీకి అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. సైకో పాలన పోవాలి సైకిల్ రావాలన్న కృత నిశ్చయంతో ఓటర్లు ఉన్నారని ఈ ఎన్నికలు ఒక సంకేతంగా చెప్పవచ్చు.

# పట్టభద్రులు ఇచ్చిన తీర్పు అపూర్వం, అద్భుతం

రాష్ట్రంలో జరిగిన మూడు గ్రాడ్యుయేట్, రెండు ఉపాధ్యాయ శాసన మండలి నియోజక వర్గాలకు జరిగిన ఎన్నికలలో పట్టభద్రులు నీతికి,ధర్మానికి, సమర్ధతకు, విశ్వసనీయతకు పట్టం కట్టారు. అవినీతిని, అధర్మాన్ని, అసమర్ధతను, కుట్రలను ఓడించారు. సంకుచిత రాజకీయాలపై కత్తి దూసిన పట్టభద్రులు ఇచ్చిన తీర్పు అపూర్వం, అద్భుతం. రాష్ట్రంలో రాక్షస రాజకీయాన్ని సహించేది లేదని తమ ఓటు ద్వారా వెలుగెత్తారు. అధికార పార్టీ వైసిపి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దొంగ ఓట్ల దందా సాగించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు వైసిపి విచ్చల విడి ప్రలోభాల జాతరకు తెగబడిన తీరు ప్రజాస్వామ్య వాదులను నిచ్చేష్టులను చేసింది. అన్ని అడ్డదారులు తొక్కుతూ లంచ్ బాక్సుల మొదలు, వెండి భరిణెలు, ఖరీదైన సెల్‌ఫోన్‌ల వంటి ప్రలోభాల సంగతి చెప్పనక్కరలేదు. ఓటుకు నోటు,బిరియానీలు, మందు పార్టీలు వంటి ప్రలోభాలతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ఆసాంతం అక్రమాల పుట్టగా మార్చారు. గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియలో వినియోగించరాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టమైన ఉత్తర్వులిచ్చినా లెక్క చెయ్యకుండా పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఐదవ తరగతి చదివిన వారిని, దుకాణంలో పని చేసే వ్యక్తులను ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో ఓటర్లుగా నమోదు చేయించడం వంటి ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారు. అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓట్లు నమోదు చేయకుండా తిరస్కరించడం, అనర్హులకు ఓటు హక్కు కల్పించడం వంటి చర్యలకు పాల్పడ్డారు .అనర్హుల ఓట్లు నమోదు చేయాలంటూ డిఇఓలపై అధికార పార్టీ పెద్దలు ఒత్తిడి తేవడం, అందుకు అంగీకరించని వారిపై బదిలీ జులుం ప్రయోగించారు. ఏ విద్యా సంస్థలోనూ పని చెయ్యని వారి కోసం నకిలీ ఐడెంటిటీ కార్డులను తయారు చేయించారు. అధికారులుపై ఒత్తిడి చేసి, లక్ష్యాలు నిర్ణయించి దొంగ ఓటర్లను యథేచ్ఛగా నమోదు చేయించినా, దాడులతో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి ప్రజా స్వామ్యానికి తూట్లు పొడవాలని చూసినా పట్టభద్రుల విజ్ఞతే విజేతగా నిలిచింది. అవినీతి పరులకు, అరాచక వాదులను గెలిపించేది లేదని తేల్చి చెప్పారు.అడ్డ దారుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ వారే గెలుస్తారేమో అని గుండె, గుండెలో గుబులు పుట్టిన వేళ ఆంధ్రప్రదేశ్ పట్టభద్రులు ఇచ్చిన తీర్పు నిజమైన ఓదార్పు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి నవరత్నాలతో ప్రజల తలరాతలు మారుస్తానని ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన జగన్ పరిపాలన పై నాలుగేళ్ళు గడిచే సరికి ప్రజల భ్రమలు తొలగిపోయాయి. జగన్ కి పరిపాలన చేతకావడం లేదని నిరూపితం అయింది.నాలుగేళ్లుగా నిరంకుశ, నిర్బంధ,ఫాసిస్టు పాలన సాగించి అన్నివర్గాల ప్రజల ఆగ్రహానికి గురి అయ్యారు. ప్రజలకు వర్తమానమే కాదు,భవిష్యత్ కూడా అగమ్యగోచరం గా మార్చారు. రాష్ట్రం నాశనం అవుతుంటే ప్రజలు మాత్రం ఎన్నాళ్ళు భరిస్తారు? కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధించి పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తానని అధికారంలోకి వచ్చి పరిశ్రమలు తేకపోగా వచ్చిన పరిశ్రమలను వెళ్లగొట్టడం,ఉత్తుత్తి సమ్మిట్లు పేరుతో మోసం చేస్తున్నారని పట్టభద్రులు గుర్తించారు.జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో విఫలం, విషం, విధ్వంసం, విద్వేషం తప్ప మరేమీలేదని,ఆంధ్రప్రదేశ్ అధోగతి పాలు అయిందని, తమ భవిష్యత్,రాష్ట్ర భవిష్యత్ బాగుపడాలి అంటే తెలుగుదేశం పార్టీనే అధికారంలోకి రావాలని పట్టభద్రులు భావిస్తున్నారు. అబద్దాలు నమ్మి, అధికారం ఇచ్చి ఆగమయ్యామని, జగన్ రెడ్డి ఏదో చేస్తాడని పెద్ద మెజారిటీతో గెలిపించినా ప్రజలకు, రాష్ట్రానికి చేసిందేమి లేదని, పరిపాలన జగన్ వల్ల కాదని,సమర్థత,అనుభవం వున్న నాయకుడికి అధికారం ఇవ్వడంలో పొరపాటు పడ్డామని పట్టభద్రులు గుర్తించారు.ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి రూ 10 లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని గుర్తించారు. అయిదు కోట్ల ఆంధ్రుల జల దేవాలయం పోలవరాన్ని పాడుపెట్టారని, అమరావతి రాజధానిని అద్భుతంగా నిర్మించి భవిష్యత్ తరాలకు ఆయన పోగేసిన సంపదను మూడు ముక్కలు చేసి నిర్వీర్యం చేశారని ప్రజలు గుర్తించారు.మూడు రాజధానుల పేరుతొ అమరావతిని అటకెక్కించి రాష్ట్రాన్ని ప్రాంతాల వారీగా,కులాల వారీగా విడగొడుతూ విచ్చిన రాజకీయాలు చేస్తున్నారని గ్రహించారు. జగన్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పతాక స్థాయికి చేరిందని చెప్పడానికి ఉత్తరాంధ్రా నుండి రాయలసీమ వరకు తొమ్మిది జిల్లాల్లో 108 అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే నిదర్శనం అని చెప్పాలి. అవినీతి అసమర్థుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్న దీక్షా,దక్షతలతో సుపరిపాలన అభివృద్ధికి, పారదర్శకతకు పెద్దపీట వేయగల తెలుగుదేశం పార్టీకే మద్దతుగా నిలిచారు పట్ట భద్రులు.రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని తిరిగి గెలిపించు కోవాల్సిన చారిత్రక అవసరంగా పట్టభద్రులు గుర్తించారు. రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లోను వైసీపీ అభ్యర్థులు స్వల్ప ఆధిక్యంలో చావు తప్పి కన్ను లొట్ట బోయిన రీతిలో గెలుపొందారు. జగన్ తత్వం జనానికి బోధ పడింది. రాష్ట్ర రక్షకుడు చంద్రబాబేనని ప్రజలు గుర్తించారు. దేశాభివృద్ధి కానీ, రాష్ట్రాభివృద్ధికాని స్వార్థ, సాధారణ, అల్పులతో, సాధ్యం కాదని, సమర్ధత, ప్రజాదృక్పదం, దూరదృష్టి గల నాయకులతోనే రాష్ట్రమైనా, గ్రామ మైనా అభివృద్ధి చెందగలవని గుర్తించారు. అందుకే అనుభవం, సమర్థుడు,దార్శనికుడు చంద్రబాబు మళ్ళీ అధికారంలోకి రావాలని భావిస్తూ తెలుగుదేశానికి మద్దతు తెలిపేందుకు ప్రజలు సిద్ధమవుతున్నట్లు ఎమ్మెల్సీ ఫలితాలు రుజువు చేస్తున్నాయి.ఇంకా అధికార పార్టీకి మద్దతు ఇస్తే జరిగే పరిణామాలు ఏమిటో ప్రజలు గుర్తించారు. అందుకే విజ్ఞత ప్రదర్శించి విపత్తు నివారించు కొన్నారు పట్టభద్రులు. మాట తప్పను, మడెమ తిప్పను, విశ్వసనీయత, విలువలు అంటూ జగన్ వేసిన వల్లే వెతలను ప్రజలు విశ్వసించ లేదు. నిత్యం ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై చేస్తున్న విమర్శల్లో, ఆరోపణల్లో పసలేదని, నవ్యాంధ్రా నిర్మాణంకోసం చంద్రబాబు పడ్డ కఠోరశ్రమను ప్రజలు గుర్తించారు. పట్ట భద్రుల నమ్మకమే తెలుగుదేశం విజయానికి కారణం అయింది. అభివృద్ధికి అనుభవజ్ఞుడు కావాలన్న ఆకాంక్షతోనే తెలుగుదేశం ఎమ్మెల్సీలను గెలిపించారు. ప్రజా స్వామ్యంలో ప్రజలే ప్రభువులు. మంచి పాలకులను ఎన్నుకునే స్వేచ్ఛ ప్రజలకే వుంది. అభివృద్ధి, ప్రజాసంక్షేమంపై ఎవరికి ఎటువంటి బాధ్యత ఉందో నిజాయితీ పరులను, సేవాతత్పరులను గుర్తించి అధికారం అప్పగించడం ప్రజల కర్తవ్యం. ప్రజాగ్రహం ముందు మనీ పవర్,మజిల్ పవర్ నిలవ లేదు.మూడు రాజధానులకు మద్దతుగా నిలవబోమని ఉత్తరాంధ్రా ప్రజలు తేల్చి చెప్పారు. మళ్ళీ అధికారం నాదే, సిఎం పీఠం నాదే అంటూ 175 సీట్లు ఎందుకు గెలవలేమని విర్రవీగుతున్న అధికార పార్టీ నాయకుల అధికార గర్వం నేలమట్టం అయింది. పట్టభద్రుల ఓటర్ల దెబ్బకు ఫ్యాన్ రెక్కలు ముక్కల య్యాయి.175 సీట్లు మావేనని ఆ పార్టీ నాయకులు బీరాలు పలుకుతున్న వైసీపీ నాయకులకు వాతలు పెట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాల ద్వారా తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించడానికి సర్వశక్తులు ఒడ్డింది వైసీపీ. కానీ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశారు.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



సైకోని తరిమికొట్టేందుకు కదం తొక్కిన పట్టాభద్రులకు ధన్యవాదాలు. గెలిచిన టీడీపీ అభ్యర్థులకు అభినందనలు. వైసీపీ మంత్రులు ఇకనైనా మూడు రాజధానులపై డ్రామాలు ఆపి, అభివృద్ధిపై దృష్టి పెట్టండి.

– బోండా ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే









## ఎవరి కోసం ఢిల్లీ టూర్ ?

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వినూత్నంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సీఎం జగన్ ఢిల్లీ టూర్ ఎందుకు అవినాష్ కోసమా? అభివృద్ధి కోసమా? రాష్ట్ర ప్రజలుకు చెప్పాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి వెళ్తున్న కింజరాపు అచ్చెన్నాయుడు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.



## టిడ్కో ఇళ్ళకు తాళాలు ఎందుకు వేశారు? నిమ్మల

ఎన్టీఆర్ టిడ్కో ఇళ్ళకు నాలుగేళ్లుగా తాళాలు ఎందుకు వేసారంటూ ప్లెకార్డుతో అసెంబ్లీ వెలుపల నిలువ కాళ్లపై నిలబడి పాలకొల్లు ఎమ్మెల్యే డా. నిమ్మల రామానాయుడు నిరసన వ్యక్తం చేశారు. కట్టిన ఇళ్లకు రంగులు కాదు మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాడు ఉచితమని చెప్పి, నేడు టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులను బ్యాంకులకు జగన్ తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. నాలుగేళ్లలో ఒక్క అరబస్తా సిమెంట్ వాడకుండా, ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులపై జగన్ కక్ష సాధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వైసిపి పతనానికి ఎమ్మెల్సీ ఫలితాలే నాంది: వేగుళ్ల

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడిపి విజయం సాధించడం వైసీపీకి చెంప పెట్టని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పతనానికి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నాందని టిడిపి గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన వేపాడ చిరంజీవిరావు, తూర్పు రాయలసీమ నియోజకవర్గంలో కంచర్ల శ్రీకాంత్‌లకు శు



భాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిల గెలుపునకు కృషి చేసిన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికల ఫలితాలు ప్రజలు మార్పు కోరుకోవడం స్పష్టమవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్ని అరాచకాలు సృష్టించి దొంగ ఓట్లు వేయించినా, భారీ మెజారిటీతో విజయం సాధించడం ప్రజాస్వామ్య విజయమేనని వేగుళ్ళ అన్నారు. ప్రజలు కూడా అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని, విద్యావంతులైన పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారన్నారు.

## రానున్న ఎన్నికలలో విజయం టిడిపిదే: కళా వెంకట్రావు

ఎన్నికల్లో ఎప్పుడొచ్చిన విజయం టీడిపిదే అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కళా వెంకట్రావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజలు తెలుగుదేశం పక్షాన ఉండి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసించడంలేదని రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి



జరుగుతుందని ప్రజలు ఈ విధంగా తీర్పు ఇచ్చారన్నారు.

జగన్ రాష్ట్రాభివృద్ధిని పక్కన పెట్టి మూడు రాజధానులంటూ చెప్పుకొస్తున్న వైసిపికి చెంపపెట్టులా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయన్నారు. ప్రజా రాజధాని అమరావతిని కాదని విశాఖ అని ప్రచారం చేసిన ఉత్తరాంధ్రలో వైసిపికి తగిన రీతిలో పట్టభద్రులు బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ఓటర్లకు, కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైసిపిని బంగాళాఖాతంలో కలిపేస్తాం: అనిత



ఈ ఎన్నికల ఫలితాలు పతనమవుతున్న జగన్ గ్రాఫ్ కి, అహంకారంతో అధికార మదంతో ఎగిరెగిరి పడుతున్న వైసిపి మంత్రులకు గొడ్డలి పెట్టు. టీడిపికి ఇంత అఖండ విజయం బహుమతిగా ఇచ్చిన ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నామన్నారు. ఇలాగే మద్దతు తెలిపితే తుగ్లక్ ప్రభుత్వాన్ని రిషికొండ సాక్షిగా బంగాళాఖాతంలో కలిపేస్తా మంటూ వంగలపూడి అనిత ఫేస్‌బుక్ ద్వారా తెలియజేశారు.

## టీడీపీ నేత బుద్దా వెంకన్న కార్యాలయం వద్ద సంబరాలు

టీడీపీ నేత బుద్దా వెంకన్న నివాసం వద్ద టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. బుద్దావెంకన్న బాణాసంచా పేల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మీడియాతో మాట్లాడుతూ, "పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో మంచి తీర్పు ఇచ్చిన వారందరికీ పాదాభివందనం. మళ్లీ చంద్రబాబు సీఎం అవడం ఖాయం. ఇందుకు ఈ ఫలితమే నిదర్శనం. రూ. కోట్లు ఖర్చు పెట్టిన వైసీపీని ఛీ కొట్టారు. అడ్డదారుల్లో విజయం సాధించాలన్న వైసీపీకి మంచి బుద్ధి చెప్పారు. 151 సీట్లు ఇస్తే రాక్షస పాలన సాగిస్తున్న జగన్ ఇంటికి వెళ్లడం ఖాయం.

## ఎప్పుడు ఎన్నికలొచ్చినా టీడీపీకి 160 సీట్లు ఖాయం

తూర్పు రాయలసీమ శాసన మండలి పట్టభద్రుల ఎమ్మెల్సీగా టీడీపీ అభ్యర్థి శ్రీకాంత్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవిరావుల గెలుపు ప్రజా విజయమని టీడీపీ సీనియర్ నాయకురాలు పడాల భూదేవి అన్నారు. ఈ మేరకు శనివారం శ్రీకాకుళం నగరంలోని ఆమె తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో విసిగిపోయిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటు రూపంలో తమ వైఖరి వెల్లడించారని అన్నారు. వైసీపీ ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా పట్టభద్రులు తమ తీర్పును స్పష్టంగా చెప్పారని వివరించారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా తెలుగుదేశం పార్టీ 160 సీట్లు సాధించడం ఖాయమని చెప్పారు.

భారత దేశం నుంచి విశ్వసనీయమైన, నమ్మదగిన, తక్కువ ఖర్చుతోకూడిన, పర్యావరణ హితకరమైన హైస్పీడ్ డీజిల్ బంగ్లాదేశ్‌కు సరఫరా అవుతుంది. ఈ ఒప్పందం 15 సంవత్సరాలపాటు అమల్లో ఉంటుంది.

– నరేంద్రమోదీ, ప్రధానమంత్రి



# స్పీకర్ ఎదుట చర్చలే ప్రతిష్టంభనకు పరిష్కారం

## విపక్షాలకు అమిత్ షా పిలుపు



ప్రతిపక్షాలు చర్చల కోసం ముందుకు వస్తే పార్లమెంట్‌లో ప్రస్తుత వివాదం పరిష్కారమవుతుందని, ప్రభుత్వం రెండడుగులు ముందుకు వేస్తే రెండడుగులు ముందుకు వెళ్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. శుక్రవారం ఇక్కడ ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న షా, రాజకీయాలకు అతీతంగా కొన్ని అంశాలున్నాయని, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కూడా విదేశీ దేశంలో దేశీయ రాజకీయాలను చర్చించడానికి నిరాకరించారని పీటీఐ నివేదించింది. ఇరువైపులా స్పీకర్ ముందు కూర్చుని చర్చించుకోవాలని. రెండడుగులు ముందుకు వస్తే తాము రెండడుగులు ముందుకెళ్తామని, అప్పుడు పార్లమెంట్ నడుస్తుందని ఆయన చెప్పారు. కానీ మీరు ప్రెస్ కాన్ఫరెన్సుల వల్ల ఏమీ కాదని, అలా చేయవద్దని విపక్షాలకు ఆయన హితువు చెప్పారు. పార్లమెంటరీ వ్యవస్థ కేవలం ఖజానాతో లేదా ప్రతిపక్షంతో మాత్రమే నడవదని హోంమంత్రి అన్నారు. ఇద్దరూ ఒకరితో ఒకరు మాట్లాడుకోవాలని అన్నారు. 'మేం చొరవ తీసుకున్నా ప్రతిపక్షాల నుంచి చర్చల ప్రతిపాదన రాలేదు.. అందుకే ఎవరితో మాట్లాడతాం.. మీడియాతో మాట్లాడుతున్నారు. పార్లమెంట్‌లో వాక్‌స్వేచ్ఛ ఉండాలని నినాదాలు చేశారు.. పూర్తి వాక్‌స్వేచ్ఛ ఉంది. పార్లమెంట్‌లో.. మీరు మాట్లాడకుండా ఎవరూ ఆపలే'రని ఆయన అన్నారు. అయితే ప్రతి ఒక్కరూ నియమాలను పాటించాలని, ఫ్రీస్టైల్ ఉండదని, ప్రతి ఒక్కరూ నిబంధనలను అధ్యయనం చేసి వాటిని అర్థం చేసుకోవాలని షా చెప్పారు. పార్లమెంట్‌లో చర్చలు నిబంధనల ప్రకారమే జరుగుతాయని, ఎవరైనా రోడ్డుపై మాట్లాడే విధంగా పార్లమెంట్‌లో మాట్లాడలేరని, ఈ బేసిక్ కాన్సెప్ట్ వారికి లేకపోతే తామేం చేయలేమని. పార్లమెంట్ కొన్ని నిబంధనల ప్రకారం పనిచేస్తుందని, ఆ నిబంధనలను ప్రస్తుత ప్రభుత్వం రూపొందించలేదని హోం మంత్రి అన్నారు."ఈ నియమాలు వారి అమ్మమ్మ లేదా తండ్రి కాలంలో కూడా ఉన్నాయి. వారు ఈ నిబంధనలతో చర్చలో పాల్గొంటున్నారు. మేము కూడా ఈ నిబంధనల ప్రకారం పాల్గొంటు న్నా'మని ఆయన పేర్కొన్నారు. 'రూల్స్ గురించి వారికి అవగాహన లేదు. ఆపై మాట్లాడనివ్వడం లేదని ఆరోపిస్తున్నారు. ఇది ఆమోదయోగ్యం కాదు. ఎవరూ లేచి మాట్లాడటం ప్రారంభించలేరు. రూల్స్ ఉన్నాయి. మీరు ఆ నిబంధనలను పాటించాలి. ఈ నిబంధనల్లో మార్పులు లేవని ఆయన తెలిపారు. ఎమర్జెన్సీ తర్వాత ఇందిరాగాంధీ ఇంగ్లండ్‌కు వెళ్లారని, ఆ సమయంలో షా కమిషన్‌ను ఏర్పాటు చేసి ఆమెను జైలులో పెట్టే ప్రయత్నాలు జరిగాయని షా రెండు ఉదంతాలను ఉదహరించారు. దానిపై, కొంతమంది జర్నలిస్టు ఆమెను (ఇంగ్లండ్‌లో) మీ దేశం ఎలా ఉందని అడిగారు. ఆమె మాకు కొన్ని సమస్యలున్నాయి. కానీ నేను ఇక్కడ ఏమీ చెప్పదలచుకోలేదు, నా దేశం బాగా నడుస్తోంది. నా గురించి నేను ఏమీ చెప్పను. దేశం. ఇక్కడ నేను భారతీయురాలి'నని ఆమె అన్న మాటల్ని అమిత్ షా ప్రస్తావించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రతిపక్షంలో ఉన్నారని, ఐక్యరాజ్యసమితిలో కశ్మీర్‌పై చర్చ జరగాల్సి ఉందని, ఆ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కశ్మీర్‌పై చర్చ జరిగినందున భారత ప్రతినిధి బృందానికి ప్రతిపక్ష నేత వాజ్‌పేయి నాయకత్వం వహించడం ఇదే తొలిసారని ఆయన అన్నారు. 'మనం విదేశాలకు వెళ్లి భారతదేశంపై ఆరోపణలు చేయాలా లేక ఇతర దేశాల పార్లమెంటుకు వెళ్లి భారతదేశంపై వ్యాఖ్యలు చేయాలా? దీనికి కాంగ్రెస్ సమాధానం చెప్పాల్సి ఉం'దని ఆయన అభిప్రాయపడ్డారు.

## 'మానవ తప్పిదం'తో అంతర్జాతీయ ప్రయాణికుల తిప్పలు




బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శ్రీలంక ఎయిర్‌లైన్స్ యుఎల్ 173లో ప్రయాణించిన 30 మంది ప్రయాణి కులను అంతర్జాతీయ రాకపోకల బస్ గేట్‌కు బదులుగా టెర్మినల్-1 దేశీయ ఆగమన బస్సు గేట్ వద్ద తప్పుగా దింపడంతో గందరగోళం నెలకొంది. శ్రీలంక ఎయిర్‌లైన్స్ విమానం యుఎల్ 173లోని ప్రయాణికులు శుక్రవారం తెల్లవారు జామున 2.30 గంటలకు కొలంబో నుంచి బెంగళూరు విమానా శ్రయానికి వచ్చారు. తర్వాత ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ కోసం అంతర్జాతీయ టెర్మినల్‌కు తిరిగి తీసుకెళ్లారు. ఆపరేటర్‌గా ఉన్న బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ప్రతినిధి 'మానవ తప్పిదం' సంభ వించినట్లు ధ్రువీకరించారు. సీఐఎస్ఎఫ్, ఇమ్మిగ్రేషన్‌తో పాటు టెర్మినల్ ఆపరేషన్స్ బృందాన్ని అధి కారులు అప్రమత్తం చేసిన తర్వాత, ప్రయాణికులను వెంటనే ఇమ్మిగ్రేషన్ కోసం అంతర్జాతీయ రాకపోకల ప్రాం తానికి తరలించినట్లు ప్రతినిధి తెలిపారు.

## 'కైలాస' దేశంతో అమెరికా నగరాల ఒప్పందాలు

స్వయం ప్రకటిత దైవం, పరారీలో ఉన్న నిత్యానంద "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస" 30 అమెరికా నగరాలతో 'సాంస్కృతిక భాగస్వామ్యం'పై సంతకం చేసిందని, నెవార్క్ నగరం చెప్పిన కొద్ది రోజుల తర్వాత మీడియా నివేదిక తెలి పింది. నెవార్క్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస మధ్య సోదర నగర ఒప్పందం జనవరి 12న సంతకాల య్యాయి. నెవార్క్‌లోని సిటీ హాల్‌లో సంతకం కార్యక్రమం జరిగింది.'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస' వెబ్‌సైట్ ప్రకారం, నకిలీ దేశంతో సాంస్కృతిక భాగస్వామ్యంపై సంతకం చేసిన 30 కంటే ఎక్కువ అమెరికన్ నగరాలున్నాయి. ఇతర నగ రాల్లో రిచ్‌మండ్, వర్జీనియా, డేటన్, ఒహియో, బ్యూనా పార్క్ ఫ్లోరిడా ఉన్నాయి. 'సుప్రీం ఫేక్ పోప్' అతను మోసగించిన నగరాల సుదీర్ఘ జాబితా కలిగి ఉన్నాడని అధికారులు కనుగొ న్నారని ఫాక్స్ న్యూస్ గురువారం ఒక నివేదిక పేర్కొంది. నకిలీ దేశంతో ఒప్ప ందంపై ప్రతిచర్య కోసం ఫాక్స్ న్యూస్ అమెరికాలోని కొన్ని నగరాలకు చేరు కుందని నివేదిక పేర్కొంది."ఇప్పటి వరకు చాలా నగరాలు ఈ ప్రకటనలు నిజమేనని ధ్రువీకరించాయని నివేదిక పేర్కొంది.

## వినాశకర శక్తుల పట్ల అప్రమత్తం : పాత్రికేయులకు మంత్రి హితవు

దేశ సమగ్రతకు భంగం కలిగించే కథనాలకు చోటు కల్పించకుండా అప్రమత్తంగా ఉండాలని దేశంలోని మీడియా సోదరులను సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ శనివారం కోరారు. నాసిరకం, అశాస్త్రీయమైన అభిప్రాయాలు, దేశంలోని కొన్ని శక్తులు లేదా విదేశాల నుంచి ఉచితంగా అందుతాయని, ఆ శక్తులు ఎంత ప్రయత్నించినా దేశ ప్రజాస్వామ్య స్వభావాన్ని నాశనం చేయలేవని ఆయన అన్నారు. దేశ సమగ్రతకు ముప్పు కలిగించే అవకాశం ఉన్న ఇటువంటి స్వరాలు, కథనాలకు ఉద్దేశపూర్వకంగా లేదా అనుకోకుండా కూడా అనుమతించ కూడదని ఆయన చెప్పారు. ప్రముఖ మలయాళ దినపత్రిక 'మాతృభూమి' శతాబ్ది ఉత్సవాల్లో మంత్రి ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడారు.

## దేశంలోని పలురాష్ట్రాల్లో విజృంభిస్తున్న ఎక్స్‌బీబీ.1.16 కేసులు

ఇన్సాకాగ్ (ఐఎన్ఎస్ఏసీఓజి) డేటా ప్రకారం దేశంలో ఇటీవలి కేసుల పేరు గుదల వెనుక కోవిడ్-19 వేరియంట్ సూచనలున్నాయి. ఈమధ్యకాలంలో చేసి పరీక్షల్లో కోవిడ్-19 చెందిన ఎక్స్‌బీబీ.1.16 వేరియంట్‌కు సంబంధిం చిన మొత్తం 76 నమూనాలు కనుగొన్నారు.కర్ణాటక(30),మహారాష్ట్ర (29), పుదుచ్చేరి (7) ఢిల్లీ (5), తెలంగాణ (2), గుజరాత్ (1), హిమాచల్ ప్రదేశ్ (1) ఒడిశా (1.), భారతీయ సార్స్ అంతటాఈ రూపాంతరాన్ని కనుగొన్నారు.

## లడఖ్ ప్రాంతంలో చైనాతో ప్రమాదకరస్థితి : జై శంకర్

హిమాలయన్ ఫ్రంట్‌లో చైనా పరిస్థితి పెళుసుగా ఉందని, ప్రమాదకరంగా ఉందని విదేశాంగమంత్రి జై శంకర్ చెప్పారు. ఆ ప్రాంతంలో చైనా చాలా దురుసుగాఉందని ఆయన అభిప్రాయపడ్డారు. లడఖ్‌లోని పశ్చిమ హిమా లయ ప్రాంతంలో భారతదేశం, చైనాల మధ్య పరిస్థితి పెళుసుగా, ప్రమాదక రంగా ఉందని, కొన్ని ప్రాంతాల్లో సైనిక బలగాలు ఒకదానికొకటి చాలా దగ్గ రగా మోహరించి ఉన్నాయని ఆయన తెలిపారు.

2020 మధ్యలో ఈ ప్రాం తంలో ఇరుపక్షాలు ఘర్షణ పడినప్పుడు కనీసం 24 మంది సైనికులు మర ణించారు. అయితే దౌత్య, సైనిక చర్చల రౌండ్ల ద్వారా పరిస్థితి శాంతించింది.

## డ్రైవర్ల సమ్మెతో 28 కి.మీ నడిచిన పెళ్లి కొడుకు

ఒడిశాలో డ్రైవర్ల సమ్మె కారణంగా వరుడు, అతని కుటుంబ సభ్యులు వాహనం ఏర్పాటు చేయలేక 28 కిలోమీటర్లు నడిచి రాయగడ జిల్లాలోని వధువు గ్రామానికి చేరుకోవాల్సి వచ్చింది. అందిన సమాచారం పకారం, జిల్లాలోని కళ్యాణ్‌సింగ్‌పూర్ బ్లాక్‌లోని సునాఖండి పంచాయతీకి చెందిన 22 ఏళ్ల వరుడు నరేష్ ప్రస్కాకు గురువారం దిబలపాడు గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహం జరగాల్సి ఉంది. అయితే డ్రైవర్ సమ్మె కారణంగా కళ్యాణ్‌సింగ్‌పూర్ బ్లాక్ పరిధిలోని సునఖండి పంచాయతీ నుంచి గ్రామానికి గురువారం రాత్రంతా నడిచారు. శుక్రవారం ఉదయం ఘనంగా వివాహం జరిపారు. సమ్మె ఉపసంహరణ జరిగే వరకు వరుడి బంధుమిత్రులు వధువు ఇంట్లోనే గడపాల్సి వచ్చింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, యూట్యూబ్‌లోకి 'ఐ యామ్ బ్యాక్' అంటూ రీ ఎంట్రీ ఇచ్చారు. 2024 అధ్యక్ష ఎన్నికలకు కొన్ని నెలల ముందు ట్రంప్ ప్రముఖ సోషల్ మీడియాల్లోకి పునరాగమనం చేయడం ప్రాధాన్యం సతరించుకుంది.



# పుతిన్‌కు హేగ్ న్యాయస్థానం అరెస్టు వారెంట్

## పిల్లల అక్రమ రవాణ నేరారోపణ

హేగ్ - ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించి ఏడాది దాటినా చిన్నదేశమైనా రష్యాను నిలువరించడంలో ఉక్రెయిన్ ఎంతో ధీటుగా వ్యవహరిస్తోంది. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా తన అమ్ముల పొదిలో ఉన్న ఆయుధాలన్నింటినీ (అణ్వాయుధం మినహా) ప్రయోగించినా రష్యా అనుకున్నది సాధించలేకపోతోంది. ఇందుకు ఉక్రెయిన్ ప్రజల దీక్షా సంకల్పం కావచ్చు, లేక రష్యా ప్రణాళికా లోపం కావచ్చు, అటీగాక పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు అందిస్తున్న ఆయుధ, సైనిక శిక్షణ కావచ్చు ఏదైనా రష్యాను ఎదిరించి యుద్ధభూమిలో సాహసోపేతంగా పోరాడుతోంది ఉక్రెయిన్. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఒక కొత్తమలుపు తిరిగింది. ఈ యుద్ధంలో ఇప్పుడు హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం జోక్యం చేసుకోనుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అరెస్టుకు హేగ్ న్యాయస్థానం అరెస్టు వారెంట్ జారీచేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జనాభా (పిల్లలను) చట్టవిరుద్ధంగా బహిష్కరించడం, ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల నుంచి రష్యాకు పిల్లల్ని చట్టవిరుద్ధంగా బదిలీ చేయడం వంటి యుద్ధ నేరాలకు పాల్పడ్డారనే నేరారోపణలపై అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీసీ) అరెస్టు వారెంట్ జారీచేసింది. రష్యన్ ఫెడరేషన్



అధ్యక్షుడు పుతిన్‌తో పాటు మరియా అలెక్సేవ్నా ల్వోవాకు కూడా వారెంట్లను ఐసీసీ న్యాయమూర్తులు జారీచేశారు. ఉక్రేనియన్ ఆక్రమిత భూభాగంలో కనీసం 2022 ఫిబ్రవరి 24 నుంచి వీరు నేరాలకు పాల్పడినట్లు న్యాయస్థానానికి ఆరోపణలు జరిగినట్లు ఫిర్యాదులు అందాయి. ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ ప్రీ-ట్రయల్ ఛాంబర్ xx ఉక్రెయిన్‌లోని పరిస్థితులను శుక్రవారం పరిశీలించి ఈ వారెంట్లు జారీచేసింది. అందిన అభియోగాలపై పుతిన్ వ్యక్తిగత నేర బాధ్యత ఉందని విశ్వసించడానికి సహేతుకమైన ఆధారాలున్నాయని న్యాయసాకిథనం విశ్వసించింది. ఇతరులతో కలిసి నేరుగా /లేదా ఈ చర్యలకు పాల్పడినందుకు. ఇతరుల ద్వారా (రోమ్ శాసనంలోని ఆర్టికల్ 25(3)(ఎ)). చర్యలకు పాల్పడిన, లేదా వారి కమీషన్‌కు అనుమతించిన. ఆయన ప్రభావానికి లోనైన పౌర, సైనిక సబార్డినేట్లపై సరిగ్గా నియంత్రణ సాధించడంలో విఫలమైనందుకు ఉన్నతమైన బాధ్యతకు అనుగుణంగా అధికారం, నియంత్రణ (రోమ్ శాసనంలోని ఆర్టికల్ 28(బి)) ఆధారంగా పుతిన్‌కు వారెంట్ జారీచేశారు.

రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుని కార్యాలయంలో బాలల హక్కుల కమిషనర్‌గా ఉన్న అలెక్సేవ్నా ల్వోవా-బెలోవా జనాభాను (పిల్లలను) చట్టవిరుద్ధంగా బహిష్కరించడం. జనాభాను చట్టవిరుద్ధంగా బదిలీ చేయడం వంటి యుద్ధ నేరాలకు బాధ్యత వహిస్తారు. (పిల్లలు) ఉక్రెయిన్ ఆక్రమిత ప్రాంతాల నుంచి రష్యన్ ఫెడరేషన్ వరకు (రోమ్ శాసనంలోని ఆర్టికల్స్ 8(2)(ఎ)(బిiii). 8(2)(బి)(బిiiii) కింద) ఉక్రేనియన్ ఆక్రమిత భూభాగంలో కనీసం 2022 ఫిబ్రవరి 24 ఫిబ్రవరి నుంచి నేరాలు జరిగినట్లు ఆరోపణలొచ్చాయి. 2023 ఫిబ్రవరి 22 నాటి పాసిక్యూషన్ దరఖాస్తుల ఆధారంగా జనాభాను చట్టవిరుద్ధంగా బహిష్కరించడం, ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల నుంచి జనాభాను చట్టవిరుద్ధంగా బదిలీ చేయడం వంటి యుద్ధ నేరాలకు ప్రతి నిందితుడు బాధ్యత వహిస్తాడని నమ్మడానికి సహేతుకమైన కారణాలు ఉన్నాయని ప్రీ-ట్రయల్ చాంబర్ 2 పరిగణించింది.

## పుతిన్‌తో జిన్‌పింగ్ శాంతి చర్చలు అవకాశం



బీజింగ్ - రష్యా పర్యటన సమయంలో చైనా అధినేత జి.జిన్‌పింగ్ ఒకస్పష్టమైన ఉద్దేశంతో పర్యటించనున్నారని శుక్రవారం చైనా ప్రకటించింది. ఉక్రెయిన్ సంక్షోభంపై చైనా దౌత్యం ముమ్మరం చేసిన నేపథ్యంలో మార్చి 20 నుంచి రష్యాలో పర్యటన ప్రారంభిస్తారని బీజింగ్ శుక్రవారం ప్రకటించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుపుతారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. చైనా తన ఉక్రెయిన్ శాంతి ప్రణాళికను ముందుకు తీసుకువెళుతుందా అని అడిగిన ప్రశ్నకు, విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ మాట్లాడుతూ, వివాదాలను పరిష్కరించడానికి రాజకీయ చర్చలే ఏకైక మార్గమని చైనా ఎల్లప్పుడూ నమ్ముతుందని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధ ప్రారంభమై యేడాది పూర్తయిన సందర్భంలో రెండువైపులా సమగ్ర కాల్పుల విరమణకు చైనా పిలుపునిచ్చింది. ఒకవైపు అన్ని దేశాల సార్వభౌమాధికారానికి మద్దతిస్తోందని, మరోవైపు రష్యాతో తనకున్న దగ్గరి "పరిమితులు లేని" సంబంధాన్ని ఉటంకిస్తూ మధ్యవర్తిగా బీజింగ్ ఆధారాలను ప్రశ్నించిన పశ్చిమ దేశాలను విమర్శిస్తూ బీజింగ్ విధానాన్ని ఈ పేపర్ ప్రతిబింబించింది.

## పాక్‌తో వాణిజ్య బంధాలను భారత్ ఎప్పుడూ ఆపలేదు: భారత దౌత్యవేత్త

ఇస్లామాబాద్- భారతదేశం ఎప్పుడూ పాకిస్థాన్‌తో వాణిజ్య సంబంధాలను నిలిపివేయలేదని, వ్యాపార సంబంధాలను సాధారణీకరించే దిశగా పయనించాలనుకుంటోందిదని ఒక సీనియర్ భారతీయ దౌత్యవేత్త అన్నారు. . డబ్బు దాని సొంత భాషలో మాట్లాడుతుంది కాబట్టి నేటి దౌత్యం పర్యాటకం, వాణిజ్యం, సాంకేతికతపై దృష్టి పెడుతుందని భారత డిప్యూటీ హైకమిషనర్ సురేష్ కుమార్ చెప్పారు.

## నాటోలో ఫిన్‌లాండ్ ప్రవేశానికి టర్కీ మద్దతు

అంకారా -నాటోలో ఫిన్లాండ్ ప్రవేశ ప్రతిపాదనకు టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ మద్దతు తెలిపారు. ఫిన్లాండ్, స్వీడన్ సంయుక్తంగా సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. అయితే అంకారా ఇప్పటివరకు హెల్సింకి బిడ్‌కు మాత్రమే మద్దతు ఇచ్చింది. అంకారాలో ఫిన్లాండ్ అధ్యక్షుడు సౌలి నీనిస్టోకు ఎర్డోగాన్ ఘనంగా స్వాగతం పలికారు. నాటో కూటమిలో చేరేందుకు ఫిన్లాండ్ చేసుకున్న బిడ్‌కు ఎర్డోగాన్ శుక్రవారం మద్దతు ప్రకటించారు. ఇందువల్ల స్వీడన్ కంటే ముందే నాటో కూటమిలోకి ఫిన్లాండ్ ప్రవేశానికి అవకాశం లభిస్తుంది. ఎర్డోగాన్ ఆమోదం లేకుండా ఫిన్లాండ్ చేరడం సాధ్యం కాదు. ఎందుకంటే నాటో సభ్యత్వ దేశాలు కొత్త సభ్యులను ఏకగ్రీవంగా అంగీకరించాలి. ఫిన్లాండ్, స్వీడన్ విడివిడిగా కూటమిలో చేరవచ్చని నాటో చీఫ్ చెప్పారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తర్వాత స్వీడన్, ఫిన్‌లాండ్ సంయుక్తంగా తమ సభ్యత్వ దరఖాస్తులను మేలో బ్రస్సెల్స్‌లో అందజేశాయి. రెండు దేశాలు "ఉగ్రవాద" సంస్థలు అని పిలిచే సమూహాలపై చాలా మృదువుగా ఉన్నాయని టర్కీ ఆరోపించింది. అయితే స్వీడన్ గురించి మరింత అభ్యంతరాలను వ్యక్తం చేసింది.

## 'రాజకీయ ఖైదీ' సహా ఆరుగురిని ఉరి తీసిన ఇరాన్



పారిస్- చట్టవిరుద్ధమైన సమూహంలో సభ్యత్వం పొందేందుకు ప్రయత్నించిన కార్యకర్తను రాజకీయ ఖైదీగా భావించి శుక్రవారం ఇరాన్ ఉరిశిక్ష అమలుచేసింది. వాయువ్య ఇరాన్‌లోని ఉర్మియా జైలులో తెల్లవారుజామున మొహయ్యుదిన్ ఇబ్రహీమిని ఉరితీశారని నార్వేకు చెందిన ఇరాన్ మానవ హక్కులు (ఐహెచ్‌ఆర్), హెంగావ్ హక్కుల సంఘాలు వేర్వేరు ప్రకటనల్లో తెలిపాయి.

శుక్రవారం ఉదయం ఉర్మియాలో డ్రగ్ సంబంధిత ఆరోపణలపై మరో ఐదుగురు వ్యక్తులను కూడా ఉరితీశారు. 2017లో అరెస్టయి, 2018లో మరణశిక్షకు గురైన ఇబ్రహీమికి ఇరాన్‌లోని కుర్దిష్ జనాభా ఉన్న ప్రాంత స్వీయ-నిర్ణయం కోసం సాయుధ పోరాటం చేసిన నిషేధిత సమూహం అయిన కుర్దిష్ డెమోక్రటిక్ పార్టీలో ప్రమేయం ఉందని ఆరోపించారు. అతని మరణశిక్ష ఆసన్నమైందని, అతని కుమారుడిని అరెస్టు చేసినట్లు స్పష్టంగా తెలియడంతో గురువారం అర్థరాత్రి ఉర్మియా జైలు తలుపుల వెలుపల నిరసన ప్రదర్శన జరిగింది. శిక్ష సస్పెండ్ అయిన తర్వాత ఇబ్రహీమి మరో జైలుకు తరలిస్తున్నట్లు మొదట్లో ఇబ్రహీమి కుటుంబసభ్యులకు చెప్పారని, మృతదేహాన్ని సేకరించేందుకు మాత్రమే పిలిపించామని అధికారులు చెప్పారు. మరోవైపు పశ్చిమ ఇరాన్‌లోని ఖోర్రమాబాద్ జైలులో ఒక పోలీసు హత్య కేసులో మరో దోషిని గురువారం ఉరితీసినట్లు అధికారిక వార్తా సంస్థ తెలిపింది.

## ఆస్ట్రేలియాకు 220 టోమహాక్ క్షిపణులు

ఆస్ట్రేలియాకు 220 టోమహాక్ దీర్ఘశ్రేణి క్రూజ్ క్షిపణులను సరఫరా చేయనున్నట్లు అమెరికా వెల్లడించింది. ఇప్పటికే ఆ దేశానికి అణు జలాంతర్గాములను సమకూర్చాలని 'ఆకస్' (ఆస్ట్రేలియా, బ్రిటన్, అమెరికా) కూటమి నిర్ణయం తీసుకొన్న నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. టోమహాక్ క్షిపణులను సబ్‌మెరైన్లు, యుద్ధనౌకల్లో వినియోగించే అవకాశం ఉంది. చైనాను లక్ష్యంగా చేసుకొని ఈ ఆయుధాలను అగ్రరాజ్యం సరఫరా చేస్తోంది. "ఈ క్షిపణి విక్రయాలతో అమెరికా, ఇతర మిత్రదేశాల దళాలతో ఆస్ట్రేలియా సమన్వయం చేసుకొంటూ..ఉమ్మడి ప్రయోజనాలను కాపాడే ఆపరేషన్లను విజయవంతంగా చేయగలదు" అని అమెరికా రక్షణ భద్రత సహకార సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# పర్యాటకం.. సంస్కృతి



వీకెండ్స్‌లో ట్రావెల్ ప్లాన్ పెట్టుకోకూడదు. వీకెండ్స్‌లో ఎక్కువ మంది టూర్లకు వెళుతుంటారు. కాబట్టి ఆ సమయంలో విమాన ఛార్జీలు, హెూటల్ రూమ్ ఛార్జీలు ఎక్కువగా ఉంటాయి. మంగళవారం నుంచి గురువారం మధ్యలో అయితే మంచిది.

## 'మిల్ ఎండ్స్' పార్కు
### ప్రపంచంలోనే అతిచిన్న పార్కుగా గిన్నిస్ రికార్డ్




పార్కు చిన్నదైనా పెద్దదైనా.. అలా కాసేపు రిలాక్స్ అవ్వడానికి పనికొచ్చేలా ఉంటే బాగుంటుంది. కానీ, అమెరికాలోని పోర్ట్ లాండ్లో ఉండే 'మిల్ ఎండ్స్' పార్కులో కూర్చోవడానికి కూడా ప్లేస్ ఉండదు. ఎందుకంటే అది ఉండేది రెండు అడుగులే కాబట్టి మిల్ ఎండ్స్ పార్కును రెండో ప్రపంచ యుద్ధం తర్వాతి రోజుల్లో కట్టారు. పోర్టాండ్లో ఉద్యోగం చేస్తున్నడికి ఫాగన్ అనే కాలమిస్ట్.. ఆఫీస్ విండో నుంచి బయటకు చూసినప్పుడు అక్కడ రోడ్డుపైలైట్ పోల్ కోసం కేటాయించిన స్థలం ఖాళీగా ఉండడాన్ని గమనించాడు. ఎన్ని రోజులవుతున్నా అక్కడ పోల్ ఏర్పాటు. చేయకపోవడంతో దాన్ని పార్కుగా మార్చాలనుకున్నాడు. ఆ చిన్న ప్లేస్ లో మొక్కలు నాటి 'మిల్ ఎండ్స్ పార్క్' అని పేరు పెట్టాడు. అందులోకొన్నిపూల మొక్కలు నాటి దాన్ని జాగ్రత్తగా చూసుకునేవాడు. తను రాసే కాలమ్స్ పార్కు గురించి కూడా ప్రస్తావించేవాడు. దాంతో ఆ పార్కుని చూడడానికి చాలా మంది వచ్చేవాళ్లు. కొంతకాలానికి ఫాగన్ క్యాన్సర్ మరణించాడు. ఫాగస్ చనిపోయాక కూడా ఆ పార్కు అలానే ఉంది. ఫాగను గుర్తుగా అక్కడి వాళ్లు పార్కులో సీతాకోకచిలుకల కోసం చిన్న స్విమ్మింగ్ పూల్, డైవింగ్ బోర్డ్, ఫాగన్ పనిచేసిన బల్డింగ్ మినియేచర్ ఏర్పాటు చేశారు. ఇది అతిచిన్న పార్కుగా గిన్నిస్ రికార్డుకెక్కింది.

కళలు



## తెలుగు పాటలతో ఇరగదీస్తున్న పోలాండ్ కుర్రాడు

తెలుగు భాష పై ఉన్న ఇష్టంతో ఓ విదేశీ కుర్రాడు తన గాత్రంతో తెలుగులో అద్భుతంగా పాటలు పాడుతున్నాడు. పోలాండ్‌కి చెందిన బుజ్జీ అనే కుర్రాడు తెలుగులో పాటలు పాడి అందరినీ ఆకట్టుకుంటున్నాడు. "నీ చిత్రం చూసి నా చిత్తం చెదిరి నే చిత్తర వైతిరయ్యో ఓ ఓ ఓఓ ఇంచు ఇంచులోన పొంది ఉన్న అంటూ నాగచైతన్య నటించిన లవ్ స్టోరీ మూవీలోని పాటను చక్కడగా పాడి వినిపించాడు. అచ్చ తెలుగు పదాలను కూడా ఎలాంటి తడబాటు లేకుండా కుర్రాడు పలకిన తీరుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. అంతకుముందు కూడా ఈ కుర్రవాడు పాటిన పాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గతంలో పవన్‌కల్యాణ్ నటించిన అజ్ఞాతవాసి సినిమాలోని "కొడకా కోటేశ్వర్రావూ ఖరుచైపోతవురో అంటూ పాట అందుకున్నాడు. ఆ తర్వాత పాడుతా తియ్యగా కమ్మగా అంటూ అన్నమయ్య కీర్తనులు, ఘంటసాల పాటలు, శ్రీకృష్ణదేవరాయులు తెలుగు భాష గురించి ఈ బుల్లోడు పలికిన పలుకులు అందరినీ ఆకట్టుకున్నాయి.



## అండర్ వాటర్ మెట్రో కలిగిన మొదటి నగరంగా కోల్‌కతా

దేశంలో నీటి అడుగున మెట్రో రైలు (అండర్ వాటర్ మెట్రో) కలిగిన మొదటి నగరంగా కోల్‌కతా రికార్డుకెక్కనుంది. కోల్‌కతా మెట్రో రైల్ కార్పోరేషన్ (కేఎంఆర్‌సీ) ఆధ్వర్యంలో ఈస్ట్-వెస్ట్ కారిడార్‌లో ఈ ప్రాజెక్ట్ పూర్తవనుంది. హౌరా వయా కోల్‌కతా సాల్ట్ లేక్ వరకు మొత్తం 16.55 కి.మీ. ఉండే ఈ రైలు మార్గం. జూన్ 2023 నాటికల్లా పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు. హుగ్లీ నది నీటి అడుగున మెట్రో ట్రైన్ ట్రాక్ నిర్మించారు. అయితే, ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పూర్తయి మెట్రో రైలు పట్టాలెక్కాల్సి ఉండగా చిన్న చిన్న కారణాల వల్ల ఆలస్యం జరుగుతుంది. భూగర్భంలో నిర్మిస్తున్న సొరంగ మార్గం వల్ల నది చుట్టు పక్కల ఉన్న ఇండ్లకి పగుళ్లు ఏర్పడ్డాయి. ఇప్పటికే ముప్పావు పనులు పూర్తయ్యాయని. మిగతా పనులు పూర్తి చేసి అనుకున్న సమయానికంటే ముందే నీటి అడుగున ప్రయాణాన్ని మొదలు పెడతామని కేఎంఆర్ సీ తెలిపింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

## చిత్రం

"తెలుగు సినిమా అగ్రస్థానంలో ఉంది. నటులందరూ కలిసి కట్టుగా పనిచేస్తూ ఆ స్థానాన్ని అలా నిలబెట్టాలి. 'ఆర్ఆర్ఆర్' ఆస్కార్ చేజిక్కించుకుందంటే మేము, మా బృందం, తెలుగు చలనచిత్ర పరిశ్రమ, భారతీయ చిత్ర పరిశ్రమ అంతే కారణం. - ఎన్టీఆర్





**5** సుహాస్ నటించిన 'రైటర్ పద్మభూషన్' సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ-5లో స్ట్రీమింగ్ అవుతుంది.



### యశ్‌తో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా

'కేజీయఫ్' స్టార్ యశ్‌ను ఉద్దేశిస్తూ వచ్చిన ఓ ట్వీట్ గత కొన్నిరోజుల నుంచి నెట్టింట చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. యశ్ మంచివాడు కాదంటూ తనతో ఇకపై వర్క్ చేయనని ఆయన కో-స్టార్ శ్రీనిధి శెట్టి చెప్పినట్లు ఉన్న ఈ ట్వీట్ తీవ్ర దుమారం రేపింది. ఈ విషయంపై నటి శ్రీనిధి శెట్టి స్పందించారు. "సోషల్‌మీడియాను రకరకాలుగా ఉపయోగించుకోవచ్చు. వాడే మనిషిపై అది ఆధారపడి ఉంటుంది. కొంతమంది మంచి పనుల కోసం ఉపయోగిస్తుంటే.. మరికొంతమంది మాత్రం వదంతులు సృష్టించడానికి వాడుతున్నారు. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన వారిపై ప్రేమాభిమానాన్ని చూపించడం కోసమే దీన్ని ఉపయోగించాలనుకుంటున్నా. 'కేజీయఫ్' వంటి అద్భుతమైన ప్రపంచంలో యశ్‌తో కలిసి పనిచేయడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నా. నా దృష్టిలో ఆయనొక జెంటిల్మెన్, గురువు, స్నేహితుడు, స్ఫూర్తి. యశ్.. నేను ఎప్పటికీ నీ అభిమానినే" అని రాసుకొచ్చారు.



### అమిత్‌షాను కలిసిన చిరంజీవి, రామ్‌చరణ్

ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని చిరంజీవి, రామ్‌చరణ్ శుక్రవారం రాత్రి కేంద్ర హెూంమంత్రిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్‌ను అమిత్‌షా శాలువాతో సత్కరించారు. నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం, ఆర్ఆర్ఆర్ చిత్రం అద్భుత విజయం సాధించడంపై రామ్‌చరణ్‌ను కేంద్రమంత్రి అభినందించారు. తెలుగు చిత్రసీమకు చెందిన ఇద్దరు దిగ్గజాలను (చిరంజీవి, రామ్ చరణ్) కలవడం ఆనందంగా ఉందని అమిత్‌షా అన్నారు. ఈ విషయాలను ఆయన స్వయంగా ట్వీట్ చేశారు. రామ్ చరణ్‌కు అభినందనలు తెలిపి ఆశీస్సులు అందజేసినందుకు కేంద్ర హెూంమంత్రికి ఆర్ఆర్ఆర్ సినిమా బృందం, రామ్‌చరణ్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చిరంజీవి ట్వీట్ చేశారు.

## క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 2వ వన్డే మ్యాచ్ మార్చి 19వ తేదీ జరగనుంది.



### తొలి వన్డేలో ఆసీస్‌ను ఓడించడం ఆనందంగా ఉంది

ముంబయి వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో ఆసీస్‌పై భారత్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టీమ్‌ఇండియా కెప్టెన్ హార్దిక్ పాండ్య జట్టు ప్రదర్శనపై ప్రశంసల జల్లు కురిపించాడు. "తొలి వన్డేలో ఆసీస్‌ను ఓడించడం ఆనందంగా ఉంది. దానికోసం జట్టు సమష్టిగా ఆడిన తీరు గర్వకారణం. దాదాపు ఎనిమిది నెలల తర్వాత వన్డే క్రికెట్ ఆడుతున్న రవీంద్ర జడేజా బ్యాటింగ్, బౌలింగ్‌లోనూ రాణించడం సూపర్. మ్యాచ్‌ను ఇలా ముగించడం చాలా బాగుంది." అని హార్దిక్ తెలిపాడు.

**నేటి మ్యాచ్‌లు**

ఇండియా x ఆస్ట్రేలియా

(మ.1.30 నుంచి)

# వన్డేలు బోర్ కొడుతున్నాయి

## ఆసక్తి పెరగాలంటే మార్పులు అవసరం : సచిన్



టీ20లు ఎప్పుడైతే వచ్చాయో.. వన్డే ప్రాభవం క్రమంగా తగ్గుముఖం పడుతోంది. వన్డే ఫార్మాట్‌పై అభిమానుల్లో ఆసక్తి పెరగాలంటే కచ్చితంగా కీలక మార్పులు చేయాలని మాజీ క్రికెటర్లు ఘంటాపథంగా చెబుతున్నారు. ఇప్పుడున్న 50 ఓవర్ల ఫార్మాట్‌ను 40కు కుదించాలని టీమ్‌ఇండియా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి కీలక సూచన చేశాడు. తాజాగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ కూడా రవిశాస్త్రి అభిప్రాయానికి మద్దతు పలికాడు. వన్డే మ్యాచ్‌లు బోర్ కొడుతున్నాయని చెప్పిన సచిన్ .. ఆసక్తి పెంచడానికి పలు కీలక సూచనలనూ అందించాడు. "గత కొన్నేళ్లుగా వన్డే క్రికెట్ ఫార్మాట్‌లో ఎలాంటి మార్పులు లేవు. తప్పకుండా కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఇప్పుడున్న ప్రకారం రెండు కొత్త బంతులను ఇవ్వడం వల్ల బ్యాటర్లకు అనుకూలంగా మారిపోయింది. గతంలో మాదిరిగా రివర్స్ స్వింగ్ చేసే అవకాశం బౌలర్లకు లభించడంలేదు. దాంతో 15వ ఓవర్ నుంచి 40వ ఓవర్ వరకు మ్యాచ్ బోర్ కొడుతోంది. అందుకే టెస్టు తరహాలో 50 ఓవర్ల క్రికెట్‌నూ రెండు ఇన్నింగ్స్‌లుగా విడదీసి ఆడించాలి. అప్పుడు మ్యాచ్ రసవత్తరంగా మారడంతోపాటు వాణిజ్యపరంగానూ కలిసొస్తుంది. టాస్, మంచు ప్రభావం, పిచ్ పరిస్థితులు ఇరు జట్లకూ అనుకూలంగా ఉండాలి" అని సచిన్ తెలిపాడు.

# జోరుగా ఇంటింటికి తెలుగుదేశం


శేరిలింగంపల్లి నియోజకవర్గంలో


జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో


మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలంలో


దుబ్బాక నియోజకవర్గం బొప్పాపూర్ గ్రామంలో


సంగారెడ్డి లో


పరకాల నియోజకవర్గం లో


చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో


పినపాక నియోజకవర్గం బూర్గంపాడు లో


పినపాక నియోజకవర్గం గూండాల మండలంలో


పినపాక నియోజకవర్గం మనుగూరుమండలంలో


సిరిసిల్ల నియోజకవర్గం వీర్లపల్లి మండలంలో...


డోర్నకల్ నియోజకవర్గం కొర్నవి మండలంలో


హుజూర్ నగర్ నియోజకవర్గం మఠం పల్లి మండలంలో


ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో


భద్రాచలం నియోజకవర్గంలో


చొప్పదండి నియోజకవర్గం మఠం పల్లి మండలంలో


ఆంధ్రప్రదేశ్‌లో మూడు ఎమ్మెల్సీ స్థానాలలో ఘన విజయం సాధించటంతో ఎన్టీఆర్ భవన్ ఎదుట సంబరాలు జరుపుకున్నారు టిడిపి శ్రేణులు